# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 207 | గురువారం 24-7-2025 | పేజీలు : 12 | వెల-3




## వ్యాధుల నియంత్రణకు ముందు జాగ్రత్తలు అవసరం

**ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి ఆమోదం**



# అప్రమత్తతతో అందరికీ ఆరోగ్యం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే కాదు.. వారు వ్యాధుల బారినపడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆరోగ్యశాఖ పనితీరు,

# అవినీతికి అడ్డా

## నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ..




నంద్యాల ప్రతినిధి:: జులై 23 (పల్లె వెలుగు)




# ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై వేటు

**ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు ఫోన్లు ఇచ్చినట్లు ఆరోపణలు**

**ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురి సస్పెన్షన్**

**విచారణ జరుపుతున్న డీఐజీ రవికిరణ్**




**రిజర్వాయర్‌లో భూములు పోయే..**

**త్రిపుల్ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలి**

**భూములు లేనప్పుడు గ్రామంలో ఉండి ఏం చేస్తామంటున్న బీమరిగూడెం గ్రామస్థుల ఆవేదన**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.575.75 కోట్ల అంచనాతో 1.41టీఎంసీల సామర్థ్యం తో చేపడుతున్న గంధమల్ల రిజర్వాయర్‌లో త మ వ్యవసాయ భూములన్నీ ముంపునకు గురవుతున్నాయి. చేసుకోవడానికి గుంట భూమి కూడా గ్రామంలో ఎవరికీ మిగలడం లేదు. ఇక భూములే లేనప్పుడు గ్రామంలో ఉండి ఏం చేస్తామంటున్నారు. ఒకవేళ కొద్దో.. గొప్పో భూమి ఉన్నా ఆభూమితో తమకు ఎలాంటి ప్రయోజనం ఉండదంటున్నారు ఆ ఊరి భూ నిర్వాసితులు. తమ గ్రామాన్ని కూడా రిజర్వాయర్‌లో కలుపుకొని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలని డిమాండ్‌చేస్తున్నారు.

# నారా లోకేశ్ చొరవతో... విశాఖకు పెట్టుబడుల వెల్లువ!



చంద్రబాబు అధ్యక్షతన 9వ ఎస్ఐపీబీ సమావేశం

నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం

ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు... 50,600 ఉద్యోగాలు కల్పన

# మాస్టారూ.. మీడియాకు చెప్తా..!

**గురువుకు చుక్కలు చూపిన శిష్యురాలు**

**బ్లాక్ మెయిల్ చేసి.. డబ్బులు గుంజిన విద్యార్థిని**

**సుందర కాండలో క్రైమ్ స్టోరీ!**



# స్థానిక ఎన్నికలపై హరీష్‌రావు కీలక వ్యాఖ్యలు




స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు (%ఝుతీఅంష్ట్ర ఞశీ%) ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఇవాళ(సోమవారం) ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు. రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వైండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శించారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు

# అప్రమత్తతతో అందరికీ ఆరోగ్యం

టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు, మెడికల్ కాలేజీల నిర్మాణం.. వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజల ఆహారపు అలవాట్లు మొదలుకొని, ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వరకూ.. ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. వైద్య ఖర్చుల భారం తగ్గేలా చేయాలంటే ఆరోగ్యం మీద ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆహారపు అలవాట్లల్లో తీసుకురావాల్సిన మార్పుల గురించీ వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్రమత్తత, ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధుల నియంత్రణ చేపట్టాలని స్పష్టం చేశారు.

**తరచూ వైద్య పరీక్షలు..** టాటా ట్రస్ట్–గేట్స్ పౌండేషన్ భాగస్వామ్యంతో చేపడుతున్న డిజిటల్ నెర్వ్ సెంటర్లు ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తాయన్నారు. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. వచ్చే ఏడాది జనవరిలో చిత్తూరు జిల్లావ్యాప్తంగా, వచ్చే ఏడాది చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఈ సెంటర్లను ప్రారంభిస్తామని చెప్పారు. తిరుపతి, విజయవాడ, విశాఖల్లో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్లలో సీటీస్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ వంటి వాటిని పీపీపీ ద్వారా ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఉన్న యోగధ్యాయన పరిషత్తును పునరుద్ధరించాలని ఆదేశించారు. దీనికోసం ఒక సొసైటీని ఏర్పాటు చేయాలన్నారు. యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, నేచురోపతి, హోమియో, ఆయుర్వేదం, యునాని వంటి సం ప్రదాయ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలన్నారు.

**పోషకాహార లోపాలు గుర్తించాలి..**

చిన్న పిల్లల్లో పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించేలా కేర్ అండ్ గ్రో పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలని సీఎం చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండాలనే ప్రభుత్వ పాలసీని పక్కాగా అమలు చేయాలన్నారు. గిరిజనులకు వైద్య సేవలందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వాస్పత్రులను తీర్చిదాద్దాలన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు.

**150 పోస్టులకు ఆమోదం..**

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విన్నపం మేరకు 150 పోస్టు భర్తీకి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఐపీఎంలో మొత్తం 723 పోస్టులు ఉండగా..

143 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఈ క్రమంలో తొలివిడతగా 150 పోస్టులు భర్తీ చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులకు రిజిస్ట్రేషన్లు చేసే అంశాన్ని పరిష్కరించాలని మంత్రికి సూచించారు. ఈమేరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వైద్య విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని సీఎం స్పష్టం చేశారు.

# నారా లోకేశ్ చొరవతో... విశాఖకు పెట్టుబడుల వెల్లువ!

ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పేరుమోసిన కంపెనీలు వస్తున్నాయి. తద్వారా విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు... 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత ఏడాది కాలంలో మంత్రి లోకేశ్ చేస్తున్న కృషితో విశాఖ ఐటీ హబ్ గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేశ్ బెంగుళూరు పర్యటన సందర్భంగా 35 వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆ రోజున ఎంఓయూలు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖ మధురవాడలో రూ.1500 కోట్ల పెట్టుబడులు, 2 5 వేల ఉద్యోగాలు.. ఏఎన్ఎస్ఆర్ సంస్థ రూ.1000 కోట్ల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటుచేయడం ద్వారా 10 వేలమందికి ఉద్యోవగాశాలు కల్పించనుంది. అదేవిధంగా ఎస్ఐపీబీ ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో డేటా సెంటర్ పై మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనిద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,250కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. తాజా ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రఖ్యాత ఐటీ సంస్థలైన టిసీఎస్ (12 వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ.1,583కోట్ల పెట్టుబడి, 8 వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటాసెంటర్లపై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. గత ఏడాది నవంబర్ లో లోకేశ్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు... పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.

# భూములు లేనప్పుడు ఇక ఊరెందుకు?

తుర్కపల్లి మండలం గంధమల్ల పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న గ్రామం బీమరిగూడెం. గ్రామం, రైతులు, వ్యవసాయ భూములు గంధమల్ల గ్రామాని కి దూరంగా ఉండడంతో తాతముత్తాతల కాలంలోనే వ్యవసాయ బావుల వద్ద ఇళ్లు కట్టుకున్నారు. ఈ గ్రా మంలో 50–60కుటుంబాలు వరకు నివసిస్తున్నాయి. వీరికి సుమారు వంద ఎకరాలకుపైగా వ్యవసాయ భూములున్నాయి. అంతేకాకుండా గ్రామానికి రవాణా సదుపాయం కూడా సరిగాలేదు. గ్రామంలో ఉన్న పాఠశాల కూడా రెండేళ్ల క్రితమే మూతపడింది. వీరికి ప్రధాన జీవనాధారం వ్యవసాయమే. తాత ముత్తాతలకాలం నుంచి ఈ భూములనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ గ్రామ ప్రజల వ్యవసాయ భూములన్నీ గంధమల్ల రెవెన్యూ పరిధిలో చెరువుకు ఆనుకొనే ఉంటాయి. ఇటీవలే జిల్లా అధికార యం త్రాంగం ప్రభుత్వం సూచన మేరకు ఎకరాకు రూ.24.50లక్షలు పరిహారం ఇస్తామని అధికారులు పేర్కొనడంతో, ఆ పరిహారం తీసుకునేందుకు గంధమల్ల గ్రామ భూనిర్వాసితులు అంగీకరించి భూములు ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. దీంతో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి వీలైనంత త్వరగా అవార్డును పాస్ చేసేందుకు సర్వే పనులను ప్రారంభించారు. ఈసర్వేలో భాగంగా అధికారులు నిర్వహించిన సర్వేలో బీమరిగూడెం గ్రామానికి చెందిన రైతుల భూములు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయి. కేవలం గ్రామం మాత్రమే మిగులుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి అవకాశాలు లేనప్పుడు గ్రామంలో ఉండి ఏం చేయాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ గ్రామం ఉన్నా భవిష్యత్‌లో రిజర్వాయర్‌కు పక్కనే ఉండడంవల్ల ఇళ్లలోకి క్రిమికీటకాలు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తాము ఇళ్లలో ని వాసం ఉండలేమంటున్నారు. రిజర్వాయర్ భూసేకరణలో గ్రామాన్ని కూడా తీసుకొని ఆ ర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**తెట్టెకుంటలోనూ అదే పరిస్థితి** గంధమల్ల పంచాయతీ పరిధిలో ఉన్న తెట్టెకుంటలో ఎనిమిది కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ చిన్న గ్రామం ఇటీవల నూతనంగా ఏర్పడి ఇందిరానగర్ పంచాయతీ, అటు జగదేవ్‌పూర్ మండలానికి సమీపంలో ఉంటుంది. రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా చేపట్టిన సర్వేలో సాగు భూమి పూర్తిగా పోయిందని, కొంత భూమి మిగిలినా, అది సాగుకు యోగ్యంగా లేదని గ్రామస్థులు అంటున్నారు. తెట్టెగూడెం గ్రామానికి చెందిన ఐదారు కుటుంబాలు గ్రామం నుంచి వెళ్లి జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఇళ్లు కట్టుకొని అక్కడే నివాసం ఉంటూ తమ బావుల దగ్గరకు వచ్చి పోతున్నారు.

**గ్రామంలో బతుకుదెరువు లేదు : పిట్టల లక్ష్మణ్, భూ నిర్వాసితుడు, బీమరిగూడెం** గంధమల్ల రిజర్వాయర్‌కోసం చేపట్టిన సర్వే ప్రకారం నాకున్న 1.20 ఎకరాల భూమి పోతుంది. దీంతో గ్రామంలో బతుకుదెరువు లేకుండా పోయింది. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఉండి ఏం చేసేది లేదు. కాబట్టి గ్రామాన్ని కూడా భూ సేకరణలో కలుపుకొని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలి.

**ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలి : బీమరి వెంకటేశ్, బీమరిగూడెం**

మేము ఇన్నాళ్లుగా వ్యవసాయ భూములనే నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. మా భూములన్నీ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్నాయి. భూములే పోయాక ఊరెందుకు, ఊరిని కూడా రిజర్వాయర్‌లో కలుపుకొని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ప్రభుత్వం తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

# విద్యాసంస్థలు బంద్ విజయవంతం: ఎస్ఎఫ్ఐ

**విద్యాశాఖ మంత్రి నియమించాలి**

**స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి**

**విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**ప్రయివేట్ పాఠశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలి**

**ఎన్ ఈ పి- 2020 రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూలై 23: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల బంధు బుధవారం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ గురుకుల పాఠశాలలో, కళాశాలలు బందు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వరుణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన, ఇంకా విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం బాధాకరం అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 8600 కోట్ల రూపాయలు పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ఉన్నాయని వెంటనే తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, ఎంఈఓ, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలలకు కళాశాలకు హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మెటిక్స్ బకాయిలను కూడా విడుదల చేయాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యుల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేవు విద్యార్థులకు ఆడుకోవడానికి గ్రౌండ్ లేనటువంటి పరిస్థితి నెలకొందని చెప్పారు. తెలంగాణ లో బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు బస్సు రవాణా సౌకర్యం కల్పించి బస్సు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఎన్ఈపి 20–20 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రాజముద్ర

వైసీపీ పాలనా కాలంలో సచివాలయాల్లో ఇచ్చే జనన, మరణ వంటి ధ్రువపత్రాలపైనా తన ఫొటోను వేసుకున్న జగన్.. రైతులను కూడా వదల్లేదు. రీసర్వే చేశాక పొలాల సరిహద్దులు చూపుతూ నాటే రాళ్ల మీద, రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాల మీద తన ఫొటోలు ముద్రించుకున్నారు. ఆ పుస్తకాలను రద్దు చేసి రాజముద్రతో కొత్త పుస్తకాలను అందిస్తామని సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. గతేడాది జూలైలో జగన్ ఫొటోలతో ఉన్న పుస్తకాలను వెనక్కి తీసుకోగా, తాజాగా వాటి స్థానంలో కొత్త పుస్తకాలను అందించనున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో శాశ్వత భూహక్కు– భూరక్ష పథకం కింద చేపట్టిన భూ రీసర్వేపై జిల్లాలో పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. సర్వేలో లోపాలున్నాయని, రీ సర్వేతో తమ భూమి తగ్గిపోయిందని అనేక మంది రైతులు గగ్గోలు పెట్టారు. అయినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. భూహక్కు పత్రంపై పెద్దదిగా జగన్ ఫొటో ఉండడంపైనా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో చంద్రబాబు అనేక ప్రచార సభల్లో జగన్ ఫొటో ఉన్న పాసు పుస్తకాల్ని రద్దు చేసి రాజముద్రతో మళ్లీ కొత్త పుస్తకాల్ని పంపిణీ చేస్తానని మాటిచ్చారు. పుంగనూరు రోడ్‌షోలో జగన్ ఫొటోతో ఉన్న పుస్తకాన్ని చించి పడేశారు. అనుకున్నట్టే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం చంద్రబాబు గతేడాది జూలైలో జగన్ ఫొటోలతో ఉన్న పాసుపుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు. వాటి స్థానంలో కొత్త పుస్తకాలను అందించాలని గతేడాది ఆగస్టు 7న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు– భూరక్ష' కార్యక్రమానికి చిత్తూరు జిల్లాలోని గుడిపాల మండలం ముత్తుకూరుపల్లెను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సర్వే ప్రారంభించారు. మూడు విడతల్లో భూ రీసర్వే చేయగా.. మొత్తం 329 గ్రామాల్లో 90,287 పుస్తకాల్ని పంపిణీ చేశారు. గతేడాది జూలైలో రెవెన్యూ అధికారులు వాటిని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు రాజముద్రతో కూడిన 49 వేల పాసుపుస్తకాలు జిల్లాకు వచ్చాయి. 30 పుస్తకాలు ఓ సెట్టుగా ఉన్న వీటిని అధికారులు పరిశీలిస్తున్నారు. అన్నీ సరిచూసి మండలాలకు పంపించి, ఆగస్టు 15 నుంచి పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై వేటు

ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. డిప్యూటీ సూపరింటిండెంట్ రమేశ్, జైలర్ రఫీ అనే ఇద్దరు జైలు అధికారులను సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డీజీ ఉత్తర్వులు జారీ చేశారు. జైలర్ రఫీ ఇటీవలే కడప నుంచి అనంతపురం జైలుకు బదిలీ అయ్యారు. అయితే, ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు సెల్ ఫోన్లు ఇచ్చారని ఈ ఇద్దరు అధికారులపై ఆరోపణలు వచ్చాయి. ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురిని సస్పెండ్ చేశారు. కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ నివేదిక ఆధారంగా జైళ్ల శాఖ డీజీ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో స్మగ్లర్ జాకీర్ నుంచి జైలు అధికారులు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కడప రిమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేసి 3 ఫోన్లు అప్పగించారు. కాగా, ఈ వ్యవహారంలో కడప జైలులో డీఐజీ రవికిరణ్ విచారణ కొనసాగుతోంది.

# మాస్టారూ.. మీడియాకు చెప్తా..!

చదువులకు సాయం చేసిన మాస్టారునే టార్గెట్ చేసింది ఓ విద్యార్థిని తన ప్రియుడితో కలిసి బ్లాక్‌మెయిల్ (%దీశ్రీఖఎిఎఖఅశ్రీ ఝంవ%) చేసి డబ్బులు గుంజడం ప్రారంభించింది. టార్చర్ భరించలేక మాస్టారు (%జశీశ్రీశ్రీవస్త్రవ నావష్‌బతీవతీ%) ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు అండగా నిలబడి పోలీసుల వద్దకు తీసుకెళ్లారు. వారు వలవేసి ఇన్నింగ్ స్టూడెంట్‌ని, ఆమె ప్రియుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగరంలోని ఓ పోలీస్ స్టేషన్. పరిధిలో కొన్నాళ్లుగా జరుగుతున్న ఈ వ్యవహారం మంగళవారం క్లైమాక్స్‌కి చేరుకుంది. బాధిత మాస్టార్ స్నేహితులు తెలిపిన మేరకు, నగరంలోని కాలేజీలో చదివే విద్యార్థినికి ఓ లెక్చరర్ అండగా నిలిచారు. కొన్నేళ్ల నుంచి ఆర్థిక సాయం చేస్తున్నారు. బాగా చదువుకునేందుకు పలు సూచనలూ చేశారు. ఫీజు కట్టేందుకు ఇబ్బందిగా ఉంది అంటే. ఇటీవల రూ.25 వేలు ఇచ్చారు. మాస్టార్ ఉదారత గురించి తెలుసుకున్న ఆ విద్యార్థిని బాయ్ ఫ్రెండ్.. మరింత డబ్బు గుంజేందుకు ప్లాన్ చేశాడు. దీనికోసం సానుభూతి కోణాన్ని కాకుండా, బ్లాక్‌మెయిల్ చేయాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారు. ఆ లెక్చరర్‌కి ఫోన్ చేసిన విద్యార్థిని బాయ్ ఫ్రెండ్, 'అసభ్యంగా ప్రవరిస్తున్నారట. వేధిస్తున్నారట అని బెదిరించాడు. తాను అలాంటివాడిని కాదని లెక్చరర్ వాపోతే.. విద్యార్థినిని కాన్ఫరెన్స్‌లోకి తీసుకుని, ప్లాన్ ప్రకారం ఆరోపణలు చేయించాడు. కాల్ రికార్డు చేశామని, మీడియాకు ఇస్తామని బెదిరించాడు. దీంతో లెక్చరర్ బెంబేలెత్తిపోయారు. ఇదే అదనుగా డబ్బులు గుంజడం ప్రారంభించారు విడతలవారీగా సుమారు రూ.1.50 లక్ష లాగేశారు. ఇటీవల ఫోన్ చేసి రూ.1.50 లక్షలు ఇవ్వాలని బెదిరించారు.

# జర్నలిస్టు కుటుంబాలకి ప్రభుత్వాలు ఆదుకోవాలి

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 23 ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన టీవీ5 రిపోర్టర్ మక్బూల్ ను పరామశించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు ఆర్థిక సాయం5000 రూపాయలు అందజేశారు



# అవినీతికి అడ్డా నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ..

??నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం లోపి అడుగుఅడుగున లంచం మాట వినపిస్తుంది..
??ప్రతి పనికి ఒక రేటు ..
??నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలు భయపడున్న వైనం ..
??నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ లో పని జరగాలంటే లంచం ఇవ్వాల్సిందే నా ..?
??డబ్బులు ఇవ్వకుంటే .. అక్కడ పనులు జరగడం కష్టమే అంటున్న బాధితులు ..
??సొసైటీ రిజిస్ట్రేషన్ కోరకు 2000/- నుండి 3000/- వరకు ఇవ్వాల్సిందే నా ..?
??నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు పెట్టినప్పటికీ రిజెక్ట్ చేస్తున్నారని వ పోతున్న బాధితులు .. ??లంచం ఇవ్వడం నేరం , ఇవ్వకుంటే మా పనులు ఎవరు చేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్న కొంతమంది ప్రజలు .. ??డబ్బులు ఇవ్వకుంటే ఏదో ఒక సాకు చెప్పి అప్లికేషన్ ను రిజెక్ట్ చేస్తున్నారని తెలిపిన బాధితులు .. ??ఉన్నత అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు దృష్టి పెట్టి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరుతున్న బాధితులు .. ??10,000/- లంచం తీసుకుంటూ 2 ఏళ్ళ క్రితం ఓ సీనియర్ అసిస్టెంట్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం ప్రజలకు తెలిసిందే .. ??అయినా ఏ మాత్రం మారని నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు మరియు సిబ్బంది .. ??నిన్న సోమవారం జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన ఓ బాధితుడు ..లి



# శ్రీశైలంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం పై ఆది దంపతుల విహారింపు పాల్గొన్న పాల్గొన్న ఈవో శ్రీనివాసరావు దంపతులు





**పల్లె వెలుగు శ్రీశైలం** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఆలయ ఈవో ఎం శ్రీనివాసరావు దంపతులు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించి అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు స్వర్ణరథాన్ని ఆలయ ఎదురుగల గంగాధర మండపం నుండి నంది మండపం వరకు మళ్ళీ నంది మండపం నుండి గంగాధర మండపం వరకు భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు,గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు,భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు స్వర్ణరథంలో ఆసీనులైన శ్రీస్వామి అమ్మవారు ఆలయ ప్రధాన వీధిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు

అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈస్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.....





# ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి డబ్బు సంపాదించిన ఏకైక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ...

## - సత్య హరిశ్చంద్రుని వారసుడు లాగా నీతి వాక్యాలు చేస్తున్న రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ...

**ప్రొద్దుటూరు జూలై 23 పల్లె వెలుగు** రాజకీయాల్లో శాశ్వతంగా ప్రజల చేత సమాధి కట్టబడిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతున్న నీతి వ్యాఖ్యలు చూస్తే సత్య హరిచంద్రుని వారసుడు వచ్చి నిజాలు చెప్పినట్టు ఉంది... ఆయన అంతకు ఆయన అలా ఊహించుకొని అబద్ధాలు చెబుతున్నాడని ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు... గతంలో మా ఇంటి పైకి మీ కౌన్సిలర్లను, మీ పార్టీ నాయకులను పంపించి,మా మీద దాడి చేయించి, నీవు వేయించుకున్న కొందరు పోలీసు అధికారులు కూడా అక్కడ ఉండగా , నా మీద 307 కేసు పెట్టించి జైలుకు పంపించావు కదా, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అని ప్రశ్నించారు... తప్పుడు కేసు నా పైన పెట్టి మా తండ్రిని కూడా ఆ కేసులో ఇన్వాల్వ్మెంట్ చేశావని , నీవా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది అని అన్నారు... మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం అక్రమమా..? సక్రమమా...? నన్ను అరెస్టు చేయడం అక్రమమా.? సక్రమమా...? చర్చించడానికి శివాలయం సెంటర్ కి వస్తావా అని ఛాలెంజ్ చేశారు... నీవు శివాలయం సెంటర్ కు రాలేదంటే నా పైన పెట్టిన కేసులు అక్రమంవేసన్నారు... ఎంతోమంది ముఖ్యమంత్రులు చూసామని మీ పార్టీ జగన్మోహన్ రెడ్డి లాగా ప్రజల ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలతో డబ్బు సంపాదించిన ఏకైక సీఎం మీ నాయకుడని ఆరోపించారు.. ఆయన కింద నువ్వు పని చేస్తున్నావు , నీకు తెలివి ఉండే మాట్లాడుతున్నావా అని ప్రశ్నించారు... నీ దగ్గర ఉన్న వారే ఆంధ్రప్రదేశ్లోని బూమ్ బూమ్ బ్రాండ్లు తాగలేమని హైదరాబాదు నుంచి మద్యం తెప్పించుకుని , తాగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు... నీకు ధైర్యం, నిజాయితీ ఉంటే శివాలయం సెంటర్ లో చర్చకు రావాలని సవాల్ విసిరారు... ఈసారి నుంచి నేను పెట్టబోయే ప్రతి ప్రెస్ మీట్ లో నీవు చెప్పిన ఒక అబద్ధం పైన వివరాలతో నేను ప్రెస్ మీట్ పెడతానన్నారు... 2009లో తెలుగుదేశం పార్టీలో హరికృష్ణ గారి సమక్షంలో లింగారెడ్డి గారు, అందరూ ఉంటే ఏం కూత కూశావో మతికి లేదా...? లింగారెడ్డి అన్న పార్టీ మారుతాడేమో తెలుగుదేశం పార్టీ , నేను చచ్చిపోయిన తెలుగుదేశం పార్టీ మారనని, నేను చచ్చిపోయినా తెలుగుదేశం పార్టీ జెండా కప్పాలని చెప్పింది ఎవరు రాచమల్లు ఇప్పుడు ఏ పార్టీలో ఉండావు రాచమల్లు అని ప్రశ్నించారు... తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టు చేసినప్పుడు రోజా మరికొందరు పటాకులు కాల్చి పండగ చేసుకోలేదా...? మీ నాయకులను అరెస్టు చేసినప్పుడు మేము ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలు చేశామా అని ప్రశ్నించారు... జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి గారు హైదరాబాదులో ఉంటే అంగళ్ల దగ్గర జరిగిన సంఘటనలో కేసు నమోదు చేశారని , బి.సి.జనార్ధన్ రెడ్డి




గారు, సోమిరెడ్డి గారు , అమర్నాథ్ రెడ్డి గారులపై ఎన్ని కేసులు పెట్టి హింసించారో గుర్తులేదా అని ప్రశ్నించారు... సొంత పార్టీలో ఉన్న రఘురాం కృష్ణంరాజును దారుణంగా కొట్టించి బొబ్బలు వచ్చేలా చేసారే ఇవన్నీ మీకు మతికి లేదా...? అలాగ నీకు చేస్తే తట్టుకునే పరిస్థితి నీకు ఉందా అని ప్రశ్నించారు... ప్రొద్దుటూరులో నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే ఊరంతా ఫ్లెక్సీలు కట్టించి , ప్రజలు నిలబడకుండా చేసి , చివరకు కోడిగుడ్లు కూడా వేయించింది రాచమల్లు కాదా అని ప్రశ్నించారు...? ఇప్పటికైనా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నీతి వాక్యాలు మాట్లాడడం మానుకోవాలని... మా పార్టీపై మా పార్టీ నాయకులపై నోరు జారితే బాగుండదని హెచ్చరించారు...

# హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ఆదిక ప్రదాన్యత.




## హెూంగార్డ్ యూనిట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా హెూంగార్డ్ ల కవాతును పర్యవేక్షించి దర్బార్ నిర్వహించిన కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు హెూమ్ గార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ హెూంగార్డ్ యూనిట్ల పరిశీలన నిమిత్తం నంద్యాల జిల్లాకు విచ్చేసి నేడు హెూంగార్డ్ కవాతును పర్యవేక్షించి వారి వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు చక్కగా ప్రదర్శన చేసిన హెూంగార్డులను అభినందించారు. అనంతరం హెూంగార్డులకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. అనంతరం కమాండెంట్ హెూంగార్డ్ దర్బార్ నిర్వహించి ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరించి వారి సమస్యలను అడుగగా హెూంగార్డ్ సిబ్బంది మేము రిటైర్మెంట్ అనంతరం మాకు ప్రభుత్వ పథకాలు వచ్చేలా చేయాలని కమాండెంట్ కి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమాండ్ ఉన్నతాధికారులతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ హెూంగార్డ్ సంక్షేమానికి జిల్లా ఎస్పీ ఎంతగానో కృషి చేస్తున్నారని మీ యొక్క సంక్షేమం ఉచితంగా వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ దూరలవాట్లకు దూర%శీ%గా వుండి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఏదైనా అనుకోని ప్రమాదం సంబవించినప్పుడు డ్రైవింగ్ లైసెన్సు వుండటం వల్లన వచ్చే ఉపయోగాలు మరియు డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే వచ్చే నస్టాలు తెలియచేసారు. అలాగే ప్రతి ఒక్కరు పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై పాలసీ లు తప్పకుండా రిన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. హెూంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో



మరియు నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హెూంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి. %డ% వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలియజేశారు. ఇదే విధంగా హెూంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి నంద్యాల జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ తో పాటు హెూంగార్డ్ డిఎస్పి ఎన్.ప్రసాద్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, ఆర్ ఎస్ ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, దాదాపీరయ్య, కాళీ శ్రీచరణ్ లు పాల్గొన్నారు.

# 11 మద్యం బాటిళ్లు స్వాధీనం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 23 :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో ఎస్ఐ జగన్మోహన్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు అన్న ఫిర్యాదుల మేరకు ఎస్సై తమ సిబ్బందితో గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ స్వామి అనే వ్యక్తి ఇంట్లో తనిఖీ చేయగా 11 మద్యం క్వార్టర్ బాటిళ్లు లభించాయి. ఈ మేరకు బాటిల్లను స్వాధీనం చేసుకొని మాధవస్వామి పై కేసు నమోదు చేశారు

**పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగాహన** నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు బుధవారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగన్మోహన్ విద్యార్థిని విద్యార్థులకు సీసీ కెమెరాలు వాటి నిర్వహణతో పాటు రికార్డుల నిర్వహణ గురించి కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రోడ్డు భద్రత, డ్రగ్స్,ర్యాగింగ్ వాటిపై అవగాహన కార్యక్రమం..

### గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ వారి ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ సూచనలతో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ సి సి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గడివేముల మండలం రాజరాజేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లోని ప్రాథమికోన్నత విద్యార్థులకు రోడ్డు భద్రత ,ర్యాగింగ్ మరియు మాదకద్రవ్యాల వలన కలిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలకు రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు చిన్న వయస్సు నుండే రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలను పాటించడం మరియు అనుసరించడం ప్రోత్సహించడం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించాము. చిన్నతనం నుండి పిల్లలను సన్మార్గంలో నడిపించాలని ఉద్దేశంతో ఈ వయసులో పిల్లలు త్వరగా గ్రహిస్తారు కాబట్టి, ఈ విలువలను ముందుగానే పెంపొందించడం వల్ల భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ప్రవర్తనకు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. సమాజంలో సురక్షితమైన రహదారి అలవాట్లను కలిగి ఉండాలని మరియు కొత్త మోటార్ వెహికల్ యాక్ట్ నియమాలు మరియు జరిమానాలు ,ట్రాఫిక్ నియమ నిబంధనలు, అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఓవర్ లోడ్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన బీమా యొక్క ప్రాముఖ్యత మరియు ర్యాగింగ్ మరియు దాని పరిణామాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలు మొదలైన వాటిపై నాగార్జున రెడ్డి,అవగాహన కల్పించడం జరిగింది.

# జిల్లాకు కొత్తగా ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లుగా నియామకం.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసినప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు.



**పల్లె వెలుగు నంద్యాల.** కర్నూలులోని ఏ పి ఎస్ సి 2వ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్లో నందు బేసిక్ ట్రైనింగ్ ఆయుధాలు మరియు వ్యూహాత్మక శిక్షణను పూర్తి చేసుకొని నంద్యాల జిల్లాకు ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లుగా (పి ఎస్ ఐ లు) నియామకం కావడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. కె రవి ప్రకాష్, ఎస్ ధనంజయుడు, జి శ్రీకాంత్, బి అనిల్ కుమార్ వీరు నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో ఐదు నెలల పాటు శిక్షణ పొందడం జరుగుతుందని తెలిపారు.

# త్వరలో అధికారిక నివాసాన్ని ఖాళీ చేయనున్న జగ్‌దీప్ ధన్‌ఖడ్

లుటియన్స్ ఢిల్లీలో టైప్ %ఎ×××%లో బంగ్లా కేటాయించే అవకాశముందని ప్రచారం

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ త్వరలో తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేసే యోచనలో ఉన్నారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ధన్‌ఖడ్ మంగళవారం నుంచి తన వస్తువులను ప్యాక్ చేసుకోవడం ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ సమీపంలోని చర్చి రోడ్డులో నూతనంగా నిర్మించిన వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌కు ధన్‌ఖడ్ గత ఏడాది ఏప్రిల్‌లో మారారు. ఉప రాష్ట్రపతి అధికారిక నివాసం, కార్యాలయంగా ఉండే ఈ ఎన్‌క్లేవ్‌ను సెంట్రల్ విస్టా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు.

గత 15 నెలలుగా జగ్‌దీప్ ధన్‌ఖడ్ అక్కడే నివాసం ఉంటున్నారు. ధన్‌ఖడ్?కు లుటియన్స్ ఢిల్లీలో టైప్ %ఎ×××% లేదా మరో ప్రాంతంలో బంగ్లా ఇచ్చే అవకాశం ఉందని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా టైప్ %ఎ×××% బంగ్లాను కేంద్ర మంత్రులు, జాతీయ పార్టీల అధ్యక్షులకు కేటాయిస్తారు.

# శ్రావణం.. బహు శుభ ప్రదం..

## వ్రతాల మాసం.. శ్రావణమాసం...

**మహానంది, పల్లె వెలుగు** చాంద్రమానం ప్రకారం చైత్రాది ఐదవ మాసం శ్రావణమాసం. మహావిష్ణువు యొక్క జన్మ నక్షత్రమైన శ్రవణం నక్షత్రంలో చంద్రుడు ఉండే పౌర్ణమి వచ్చే మాసం కాబట్టి దీనిని శ్రావణమాసం అని పిలుస్తారు. ఈనెల శ్రావణము. ఋతువులో తొలిమాసం ఇది. ఈ వర్ష ఋతువు మూలంగా విరివిగా వర్షాలు పడతాయి.ఇది ప్రజలకు రోగాలను కలిగించే సమయం. రోగాలు రాకుండా ఉండాలంటే అమ్మవారికి వివిధ రకాలైన వ్రతాలు, నోములు, పూజలు ఈ మాసంలో చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.



ముగ్గురమ్మలకు మూలమాసం ఈ శ్రావణం. శ్రావణశుక్రవారములు మహాలక్ష్మి అమ్మవారిని, మంగళవారములు గౌరిదేవిని పౌర్ణమి రోజున గాయత్రి దేవిని ఆరాధించాలని శాస్త్రం చెబుతుంది.ముఖ్యంగా స్త్రీలు ఎంతో సౌభాగ్యకరంగా వ్రతాలు,నోములు చేస్తూ ముత్తైదువులకు తాంబూలాలు, వాయనాలు ఇస్తూ ఎంతో పవిత్రంగా భావిస్తారు. ముఖ్యంగా శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం సనాతన హిందూధర్మ ఆచారం. అదే విధంగా నూతనంగా వివాహమైన స్త్రీలు మంచి సంతానం కలగాలని మంగళవారాలలో మంగళ గౌరీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేస్తారు.శ్రావణ పౌర్ణమి రోజు బ్రాహ్మణులు ఉపకర్మ అనే పండుగను చేస్తారు.నూతన యజ్ఞోపవీతమును ధరించి వేద సంరక్షణ కోసం దీన్ని ఎంతో నియమనిష్ఠలతో ఆచరిస్తారు.

## మమహానందిలో శ్రావణ మాస పూజలు..

### వేద పండితులు రవిశంకర అవధాని..

మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి లోక కళ్యాణార్థం శుక్రవారాలు, మంగళవారాల్లో, పౌర్ణమి రోజుల్లో ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు, చండీ హెూమాలు,చేసి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరిస్తారని వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. ఆగష్టు8,వ తేదీన సామూహిక వరలక్ష్మీ వ్రతంజరుగుతుందన్నారు. కాళ్ళకు పసుపు పారాణి, చేతినిండా గాజుల గలగలలు, నుదుట చంద్రబింబంలా ప్రకాశిస్తూ కుంకుమబొట్టులతో,ప్రతి ఇల్లు, మామిడి తోరణాలు గుమ్మానికి పసుపు ఛాయలతో పిండివంటలతో కళకళలాడే మాసం ఈ శ్రావణమాసం అన్నారు. తప్పకుండా అందరూ ఈ శ్రావణమాస వ్రతములు నోములను ఆచరించాలని చెప్పారు. శ్రావణమాసం ఆరోగ్య ప్రదం, సౌభాగ్య ప్రదం, సత్సంతానప్రదం అని వివరించారు.



**శ్రావణమాసంలో పండుగలు ఎప్పుడొచ్చాయో తెలుసుకుందాం..** దక్షిణాయంలో శ్రావణమాసానికి ఎంతో విశిష్టత ఉందని పండితులు చెబుతున్నారు. సాక్షాత్తు శ్రీమన్నారయణుడైన విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణం అనే పేరుతో శ్రావణమాసం ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే విష్ణుమూర్తి భార్య లక్ష్మీదేవికి శ్రావణమాసం అంటే ఎంతో ఇష్టమంటున్నారు పండితులు.శ్రావణ మాసం అంటే పండుగల మాసం. వర్షరుతువుతో పరిసరాలు పచ్చగా కళకళలాడే కాలం. ఇళ్లన్ని పూజాధికాలతో శోభిల్లే కాలం. అటువంటి శ్రావణ మాసంలో వచ్చే పండుగలు, నోములు, వ్రతాలతో ఇళ్లన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోతుంటాయి. మహిళలు పూజలు చేస్తు భక్తి నిండిన మనస్సుతో ఉంటారు. మహిళలు కళకళలాడుతుంటే ఆ ఇల్లే సౌభాగ్యాలతో వర్ధిల్లుతుంటాయి. కాబట్టి శ్రావణ మాసం అంటే పూజలే కాదు ఆనందాల కాలం. లక్ష్మీదేవి ఇళ్లల్లో కొలువుండే మాసం. ఆమెకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. అందుకే వ్రతాలు, నోములు నోచుకునే మహిళలు శ్రావణమాసంలో నిర్వహించుకుంటారు. శ్రావణమాసం మొత్తం పండుగలే పండుగలు. మొదటి 15 రోజుల్లో వరలక్ష్మీ వ్రతం, నాగపంచమి, రాఖీ పౌర్ణమి వస్తే..పౌర్ణమి తర్వాత వచ్చే పాడ్యమి నుంచి అమావాస్య వరకూ కూడా ప్రత్యేక రోజులే ఉంటాయని పండితులు చెబుతున్నారు.

**శ్రావణమాసం పండుగల వివరాలు ఇవే..!**

జూలై 25: మొదటి శ్రావణ శుక్రవారం
జూలై 29: మొదటి శ్రావణ మంగళవారం
ఆగష్టు 01 : రెండో శ్రావణ శుక్రవారం
ఆగష్టు 03 : ఫ్రెండ్ షిప్ డే
ఆగష్టు 05 : శ్రావణ మంగళవారం
ఆగష్టు 08 : మూడో శ్రావణ శుక్రవారం , వరలక్ష్మీ వ్రతం
ఆగష్టు 09 : జంధ్యాల పౌర్ణమి... రాఖీ పండుగ
ఆగష్టు 12 : మూడో శ్రావణ మంగళవారం
ఆగష్టు 15 : నాలుగో శ్రావణ శుక్రవారం
ఆగష్టు 16: కృష్ణాష్టమి
ఆగష్టు 19 : నాలుగో శ్రావణ మంగళవారం
ఆగష్టు 22: ఆఖరి శ్రావణ శుక్రవారం
ఆగష్టు 23 : శనివారం పోలాల అమావాస్యతో శ్రావణమాసం ఆఖరి రోజు ముగిస్తుంది.
ఆగష్టు 24: ఆదివారం నుంచి బాధ్రపదమాసం ప్రారంభం...



## రైతులకు యూరియా సక్రమంగా అందించాలి

### సిపిఎం డిమాండ్



**ఆదోని రూరల్ పల్లె వెలుగు జూలై 23** మండలంలోని రైతులకు యూరియాను సక్రమంగా అందించాలని ఆదోని అగ్రికల్చర్ ఏవో కార్యాలయం ముందు బుధవారం రైతులు, సిపిఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న మాట్లాడుతూ కూటమి నాయకులు ఎక్కడ యూరియా మరియు ఎరువులు కొరతా లేదని చెబుతున్నప్పటికీ యూరియా కోసం రోజుల తరబడి లైన్లో నిలబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కావున ప్రభుత్వం తక్షణమే రైతులందరికీ సరిపడ యూరియా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా ప్రభుత్వ అధికారులు మరియు ప్రైవేటు వాళ్లు ఎవరికి వాళ్లే స్టాక్ లేదన్న పేరుతో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా మరియు ఇతర ఎరువులు అన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చివరికి రైతుల ఆందోళనతో మరియు మీడియా ఒత్తిడితో దిగివచ్చిన అగ్రికల్చర్ ఏవో ఎమ్మెల్యే తో చర్చించి సుమారు 100 మంది రైతులకు యూరియాను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద తుంబలం, కుప్పగల్లు, జీ.హెూ సల్లి, బలదూరు, కడితోట, డా ణపురం,ఇస్వి గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ చట్టంలో రెండుపూటల ఫోటో అప్లోడ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి



**ఆదోని రూరల్ పల్లె వెలుగు జూలై 23** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలు ఉదయం తొమ్మిది గంటలకు మరియు సాయంత్రం నాలుగు గంటలకు రెండుసార్లు ఫోటో అప్లోడ్ చేయాలని నిబంధనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి నైపుణ్యం లేని పనులను ఉపాధి హామీ చట్టంలో కల్పించాల్సి ఉన్నప్పటికీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగంగా ఈ విధానాన్ని తీసుకొచ్చిందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిబంధన అమల్లోకి వస్తే ఉపాధి హామీ కూలీలు పనులకు దూరం కావలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ఇప్పటికే ఒకపక్క చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా ఆలస్యం చేస్తూ మరోవైపు ఇలాంటి నిబంధనలు అమలు చేయడం ఉపాధి హామీని పేదలకు దూరం చేయాలనే కుట్రలో భాగమేనని ఆయన విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు అప్రమత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు మండల అధ్యక్షులు జే రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్షులు శేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పాండురంగ, గోవిందు, గ్రామ నాయకులు తాయప్ప, ఉసేని, నరసయ్య పాల్గొన్నారు.

## రైతు సేవా సిబ్బంది అందుబాటులో ఉండాలి.

### ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి.

**మహానంది, పల్లె వెలుగు** రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్లో ఉన్న రైతులకు వెంటనే పూర్తిచేయాలని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వివిధ గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఈ ఖరీఫ్ సీజన్లో రైతు వేసిన ప్రతి పంటను సర్వే నంబర్ వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా పంట నమోదు చేయాలన్నారు.వారాంతపు పంట విస్తీర్ణ నివేదికలను తప్పకుండా అందజేయాలన్నారు.కౌలుకు తీసుకున్న ప్రతి సాగుదారునికి కౌలు రైతు కార్డులు ఇప్పించాలని, అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి గ్రీవెన్స్ ఉన్న రైతుల వివరాలను వెంటనే గ్రీవెన్స్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ఎన్పీసీఐ లింకు కానీ రైతులకు సమాచారం అందించాలన్నారు.కౌలు రైతులకు బ్యాంకులో రుణాలు ఇప్పించాలని, దిగుబడి, వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ పథకాలకు సంబంధించి పంటల, ప్రీమియం వివరాలను రైతులకు తెలియజేసి, రైతులు పంట బీమా చేసుకొనే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.వరి పంటకు ఎకరాకు రూ. 800 మొక్కజొన్నకు రూ. 660 కంది పంటకు రూ. 400 మినుము పంటకు రూ. 190 అరటి పంటకు రూ. 2750 ప్రీమియం చెల్లించాలన్నారు. వరి పంటకు ప్రీమియం చెల్లించడానికి ఆగస్టు 15 వరకు సమయం ఉందని, అరటి, మొక్కజొన్న, మినుము, కంది పంటలకు ప్రీమియం చెల్లించడానికి జూలై 31వ తేదీ అని తెలిపారు.వరి పంటను గ్రామం యూనిట్ గా అరటి, మొక్కజొన్న, మినుము, కంది పంటలను మండలం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట నమోదు, పంట బీమా చేసుకోవడం వలన కలుగు ప్రయోజనముల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి హరేంద్ర, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి ఏ ఈ ఓ లు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, లావణ్య, గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది, ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు.



## జాతీయ రహదారుల సమస్యలు పరిష్కరించండి.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి మౌలిక వసతుల సమస్యలను, జాతీయ రహదారుల నిర్మాణం వల్ల సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులను తొలగించాలని కేంద్ర జాతీయ రహదారులు, రవాణా మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఢిల్లీలో బుధవారం కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కలిసారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మిడియన్ ఓపెనింగ్ ఏర్పాటుకు, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు, కొత్త లింక్ రోడ్ నిర్మాణాలకు సంబంధించి పలు సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, ప్రతిపాదిత అంశాలపై తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## ప్రమాదంలో గాయపడిన కుటుంబాన్ని పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి





**పోరుమామిళ్ల: జూలై 23 పల్లె వెలుగు** దమ్మనపల్లి గ్రామానికి చెందిన పేట పెద్ద శివయ్య కుటుంబం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రయాణిస్తున్న కారును మినీ లారీ ఢీకొట్టడంతో శివయ్య, ఆయన భార్య, కుమారుడు, కోడలికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ విషయాన్ని తెలిసిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భనలో వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్థులు కూడా పాల్గొని గాయపడిన కుటుంబానికి మద్దతుగా నిలిచారు.

## ఘనంగా బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలు



**దొర్నిపాడు జూలై 23 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో గల శ్రీవాణి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం స్కూల్ కరస్పాండెంట్ జెడి,గిరిఆధ్వర్యంలో స్వరాజ్యం నా జన్మ హక్కు అని చాటి చెప్పి బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా భారతీయ ప్రజలను ఉత్తేజపరిచిన జాతీయ ఉద్యమ పితామహుడు మహానేత లోకమాన్య బాలగంగాధర్ తిలక్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ మార్గంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి తనకు తాను ఆత్మార్పణ చేసుకున్న విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి లనుపురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష అధ్యక్షతన ముఖ్య అతిథులుగా పాల్గొన్నదొర్నిపాడు మండలం విద్యాశాఖ అధికారి ఎం మనోహర్ రెడ్డి మరియు ఎంఈఓ రామచంద్రయ్య,ఉపాధ్యాయ బృందం ,విద్యార్థి బృందం స్వాతంత్ర్య సమరయోధులైన బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటాలకు పూలమాలతో ఘనమైన నివాళులర్పించి భారత్ మాతాకీ జై, బాలగంగాధర్ తిలక్ కి జై, చంద్రశేఖర్ ఆజాద్ కి జై, వందేమాతరం, జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ,ఈ సందర్భంగా దొర్నిపాడు మండల విద్యాశాఖాధికారులైన ఎం మనోహర్ రెడ్డి, కె, రామచంద్రయ్య అపుస్మ అధ్యక్షులు టి అమీర్ భాష కరస్పాండెంట్ జెడి గిరి లు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రేరణ వ్యక్తిగా సమాజంలో జాతీయ భావాలను నింపిన మహానేత అని కొనియాడారు చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో విప్లవ పోరాటంతో బ్రిటిష్ వారిని ఎదిరించి యువతలో స్వాతంత్ర్య విప్లవ జ్యోతిని రగిలించి విప్లవ వీరుడు అని కొనియాడారు, వారి ఆదర్శాలను, వారి అడుగుజాడల్లో నడుచుకొని దేశభక్తితో సమాజంలో మంచి పౌరులుగా రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అనుబంధ విభాగాలన్నీ ఫోకస్ గా ముందుకెళ్లాలి: సజ్జల

వైసీపీ అనుబంధ విభాగాలు మరింత దృష్టి సారించి ముందుకు సాగాలని, సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ నేతలకు సూచించారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిన్న అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి నేతలకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్ర కార్యవర్గం బలంగా ఉన్నప్పుడే పార్టీ ప్రతిష్టను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లగలుగుతామని, తద్వారా ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి మార్గం సుగమం చేయాలని ఆయన అన్నారు. కమిటీల ఏర్పాటుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుంచి 18 లక్షల మంది సైన్యం సిద్ధమవుతుందని సజ్జల పేర్కొన్నారు. అనుబంధ విభాగాల కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పదవులు అలంకారప్రాయం కాకుండా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పదవులు పొందిన వారంతా వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. క్రియాశీలకంగా ఉండగలిగే వారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## డోను పట్టణంలో జరగబోయే సిపిఐ రెండవ మహాసభలను 30,31జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది



కొలిమిగుండ్ల( పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి :- మండల కేంద్రమైన కొలిమిగుండ్ల మండల సిపిఐ కార్యదర్శి బోయ సూర్యనారాయణ మాట్లాడుతూ డోన్ పట్టణంలో జరగబోయే 30,31, తారీఖున జరగబోయే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఉండే అసంఘటిత కార్మికులు, కర్షకులు, యూనియన్ లో ఉన్న డ్రైవర్లు జిల్లా మహాసభలను ఒక లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని డోన్ లో జరగబోయే జిల్లా మహాసభలను జయప్రదం చేయవలసినదిగా పిలుపునివ్వడం జరిగినది. ఈ మహాసభలను ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల పట్టణ కార్యదర్శి తలారి సూర్యనారాయణ ఏఐటీయూసి మండల అధ్యక్షుడు వడ్డే మహేష్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చంటి ఆటో యూనియన్ సెక్రెటరీ కంబగిరి స్వామి నాగరాజు కంబయ్య దేవా నన్నే తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సేవలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

### స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



పల్లె వెలుగు శ్రీశైలం.... నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు,దర్శనార్థం ఆలయం రాజగోపాలం వద్దకు చేరుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆలయం ఈవో శ్రీనివాసరావు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీమల్లికార్జునస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం శ్రీ స్వామికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని దర్శించుకున్నారు దర్శనం అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా స్వామి వార్ల తీర్థప్రసాదాలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆలయం ఈవో శ్రీనివాసరావు అందజేశారు....



## శ్రీశైలం డ్యామ్ కు కొనసాగుతున్న వరద ఉధృతి ప్రాజెక్టు 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేత



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్..... నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ఈ సీజన్లో ఇది రెండవసారి శ్రీశైలం ప్రాజెక్టు 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేశారు డ్యామ్ గేట్ల పై నుంచి కృష్ణమ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులు పెడుతుంది డ్యామ్ 2 రేడియల్ క్రస్ట్ గేటు ద్వారా 54 వేల 956 క్యూసెక్కుల వరదనీరు దిగువ నాగార్జునసాగర్ కు డ్యామ్ అధికారులు విడుదల చేస్తున్నారు అయితే ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 39 వేల 746 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 36 వేల 975 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉధృతి కొనసాగుతుండటంతో జలాశయం 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 76 వేల 730 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 1 లక్ష 21 వేల 967 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.80 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 208.7210 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సరస్వతి హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి....

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...




కడప జిల్లా ఇన్చార్జ్ జూలై 23 పల్లె వెలుగు కడప నగరంలో కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి 2 అనిల్ కుమార్ గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కమర్షియల్ బిల్డింగ్ అపార్ట్మెంట్లో స్కూల్ ఏర్పాటు చేసుకొని ఎటువంటి పార్కింగ్ ప్లేస్ కానీ, ఫైర్ సేఫ్టీ కానీ, ప్లే గ్రౌండ్ గాని లేకుండా జననివాస ప్రాంతంలో స్కూల్ నడుపుతూ విద్యార్థులకు ఏదైనా జరగరాని సంఘటనలు జరుగుతే కనీసం స్కూల్ లోకి వెహికల్ వెళ్లడానికి కూడా సౌకర్యం లేని పరిస్థితి ఏదైనా ప్రమాదం జరుగుతే ఇన్ అవుట్ దారులు కూడా లేకుండా నిర్వహిస్తున్నారని వారు విమర్శించారు, అదేవిధంగా ఐఐటి నీట్ అని పెద్ద పెద్ద బ్యానర్లు వేసుకుని అక్రమ తరగతులు బోధిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల రూపాయల అదనంగా వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న సరస్వతి స్కూల్ యాజమాన్యంపై తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం....

## బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం

### ఏవో పవన్ కుమార్




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 23: అన్నదాత సుఖీభవ పథకం కొరకు రైతులు బ్యాంకు ఖాతాకు ఆధార్ ను అనుసంధానం చేసుకోవాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన ప్రతి పంటను సర్వేనెంబర్ వారీగా పంట నమోదు చేసుకోవాలని అన్నారు గుర్తింపు కార్డులు సంబంధిత గ్రామ కార్యదర్శి వద్ద పొందాలని అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి గ్రీవెన్స్ ఉన్న రైతుల వివరాలను వెంటనే గ్రీవెన్స్ పోర్టల్ లో నమోదు చేసుకొని ఎన్ పి సి ఐ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు కానీ రైతులు వెంటనే సంబంధిత బ్యాంకు నందు పూర్తి చేసుకోవాలని ఏవో తెలిపారు. దిగుబడి వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ పథకాలకు సంబంధించి పంటల ప్రీమియం వివరాలను రైతులకు తెలియజేసి రైతుల పంట బీమా చేసుకోవాలని కోరారు. వరి పంటకు ఎకరాకు 800, మొక్కజొన్నకు 660, కంది పంటకు 400, మినుము పంటకు 190, అరటి పంటలకు 2750, ప్రీమియం చెల్లించాలని అన్నారు. వరి పంటకు ప్రీమియం చెల్లించడానికి ఆగస్టు 15 వరకు సమయం ఉందని అరటి మొక్కజొన్న మినుము, కంది, పంటలకు ప్రీమియం చెల్లించడానికి జూలై 31వ తేదీ అని ఏఓ తెలిపారు. వరి పంటను గ్రామ యూనిటీగా అరటి మొక్కజొన్న, మినుము, కంది,పంటలను మండలం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు పంట నమోదు పంట బీమా చేసుకోవడం వలన కలుగు ప్రజల గురించి రైతులకు తెలియజేశారు ప్రస్తుత వాతావరణం పరిస్థితులలో పశువులకు లంపి వ్యాధి వస్తుందని దీని నివారణ కోసం వ్యాక్సిన్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆత్మ బ్లాకు టెక్నాలజీ మేనేజర్ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ భూసార పరీక్ష ఆధారిత ఎరువులు వినియోగించాలని రైతులు రసాయనక ఎరువులు వాడకం తగ్గించి జీవన ఎరువులు ఉపయోగించాలని కోరారు తద్వారా భూ ఆరోగ్యం అలాగే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చునని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు ప్రియాంక అసిస్టెంట్ భాషా పలువురు రైతులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లను కించపరుస్తున్న మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.




ఆదోని పల్లె వెలుగు జిల్లా 23 ఆదోని మున్సిపాల్ కమీషనర్ ఎం.కృష్ణ, చైర్మన్ లోకేశ్వరి మీరు ఇరువురు పట్టణములో ఏదైనా వార్డులో పర్యటించే టప్పుడు ఆ వార్డు కౌన్సిలర్లకు కనీస సమాచారం ఇవ్వకుండా పర్యటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని వెల్లాల లలితమ్మ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.మీకు వార్డు ప్రజలు రాతపూర్వక పిర్యాదు చేసివుంటే ఆ వార్డులో పర్యటించి వెంటనే సమస్య పరిష్కారం చేసేట్లు అయినా లేదా అత్యవసర పరిస్థితుల్లో పర్యటించిన మీకు మీరు సర్దిచెకోవచ్చు కానీ స్థానిక కౌన్సిలర్ కి సమాచారం ఇవ్వకుండా మీరు వార్డులో తిరిగి మీ కౌన్సిలర్ సరిగా పట్టించుకోవడం లేదు లేకపోతే సరిగా పనిచేయడం లేదని విమర్శలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లాల లలితమ్మ మండిపడ్డారు.మీరు ఇరువురు కూడా ఒక పార్టీ ప్రతినిధులుగా వార్డులలో పర్యటించడం సరైన పద్ధతి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.మా వార్డులో నేను మీ దృష్టికి లేదా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చిన ఒక్క సమస్యను కూడా పరిష్కారం చేయకుండా మా వార్డులో మీరు పర్యటించడం మంచి పద్ధతి కాదని లలితమ్మ దుయ్యబట్టారు.ముందుముందు ఇలాగే చేస్తే ఖచ్చితంగా నిరసనలు ఎదుర్కోవలసి వస్తుందని లలితమ్మ హెచ్చరించారు.

## నూతన విజయదుర్గా పెట్రోల్ బంక్ ప్రారంభం



హొళగుంద. పల్లె వెలుగు జులై 23 టిడిపి సీనియర్ నాయకుడు ఈడిగే గోవింద్ గౌడ్ వారి కుమారులు రాజేంద్ర గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, భువనేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన విజయదుర్గా పెట్రోల్ బంకు ను పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠ శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకురాలు వైకుంఠ జ్యోతి, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బోజ్జమ్మ,హెచ్ పి సిఎల్ చీఫ్ రీజినల్ మేనేజర్ రామాంజనేయ ప్రసాద్, కర్నూల్ జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి కుమారుడి దివాకర్ రెడ్డి, కర్ణాటక ఎస్ఐ సద్దాం హుసేన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. నాణ్యమైన పెట్రోల్, డీజిల్ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్దహ్యాట కురువ మల్లయ్య మొదటి బోని చేసి పెట్రోల్ వేయించుకున్నాడు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి విజయదుర్గ పెట్రోల్ బంక్ ఓనర్లు ఈడిగ గోవింద గౌడ్ వారి కుమారులు రాజేంద్ర గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, భువనేశ్వర్ గౌడ్ గజమాలతో, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వారి అభిమానులు తరలివచ్చారు.




## కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

### పల్లె వెలుగు వార్తకు స్పందన



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 23: కలుషిత నీటితో ప్రజల ఇక్కట్లు అన్న శీర్షికన బుధవారం వెలువడిన వార్తకు అధికారులు స్పందించారు. కలుషిత నీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. వెలుగోడు పట్టణంలోని ఐదవ సచివాలయం పరిధిలోని మంచినీళ్ల ట్యాంకు నుండి వాలు గేట్ల ద్వారా కలుషిత నీరు చేరి పైపుల ద్వారా కాలనీ ప్రజలకు నీటి సరఫరా అవుతుంది అన్న విషయాన్ని పల్లె వెలుగు వెలుగులోకి తెచ్చింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆత్మకూరు ఇన్చార్జి రాంబాబు నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి జైపాల్ రెడ్డి, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ ఈవో నరేంద్ర, మురారి సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్ పంపుహౌస్ నిర్వాహకుడు ఖలీలుల్లా ఖాన్,తదితరులు పరిసర ప్రాంతాలను వీధులను సందర్శించారు. అక్కడి ప్రజలందరితో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలికంగా అక్కడ ఉన్న పంపులో నుంచి కలుషిత నీరు చేరకుండా మట్టి కట్టలు మరియు వాలు గేటు చుట్టు రక్షణగా ప్లాస్టిక్ కేసింగ్ వైపులను ఏర్పాటు చేయించారు. తాగునీటి సమస్య పై వెంటనే స్పందించిన జిల్లా ఉన్నత అధికారులకు మండల స్థాయి అధికారులకు కాలనీవాసులు ప్రజాసంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




## రైల్వే కూలీల సమస్యలు పార్లమెంట్ లో ప్రస్తావిస్తా

### డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల . జూలై 23 . (పల్లె వెలుగు):దేశవ్యాప్తంగా రైల్వేపై ఆధారపడిన కూలీల జీవనానికి ఎదురవుతున్న సంక్షోభాన్ని పరిష్కరించేందుకు రైల్వే కూలీల సమస్యలు పార్లమెంట్ లో ప్రస్థావిస్థానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం ఢిల్లీలో నేషనల్ పోర్టర్ ఫ్రంట్ (కూలీ సంఘం) నాయకులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి వారి సమస్యలు వినతి పత్రం ద్వారా విన్నవించారు.ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైల్వే కూలీలు ఎదుర్కొంటున్న కష్టాల గురించి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి కూలీల సమస్య పరిస్కారం కోసం కృషి చేస్తానన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వేలాది కూలీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న "నేషనల్ మీటింగ్ ఆఫ్ పోర్టర్స్" సమావేశం ద్వారా తీసుకున్న తీర్మానం మేరకు, రైల్వే ప్రైవేటీకరణ, ఆధునీకరణతో పోర్టర్ల ఆదాయ మార్గాలు తగ్గిపోవడం, కుటుంబాలతో కలిసి తీవ్రంగా బాధపడడం, సురక్షిత జీవనాధారాలు కోల్పోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయన్నారు. మానవతా దృష్టితో, ఈ సమస్యలను పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్థానని రైల్వే కూలీలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.



# నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి**
**సి డి వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం**
**తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి ఇవ్వాలి**
**పశువులను రహదారులపైకి వదిలితే చర్యలు**
**24/7 సేవలు అందించేందుకు ప్రత్యేక బృందం**
**అర్హులందరు ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తమ సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు.

**మెరుగైన పారిశుద్ధ్యానికి ప్రజల సహకారం కీలకం** మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు నగర ప్రజలు సహకరించి, ఇకపై తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలని కమిషనర్ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో, డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయొద్దని సూచించారు. సాలిడ్ వేస్టేజ్ మేనేజ్మెంట్‌ను సమర్థవంతంగా అమలు నిర్వహించగలిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తమ సిబ్బంది ఎంతలా కష్టపడుతున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రజల సహకారం లేకపోవడంతో కార్మికుల కష్టం వృథా అవుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ సహకారం అందిస్తే మార్పు సుస్పష్టంగా కనబడుతుందన్నారు.

**సి డి వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం** భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. ఆగస్టు 1 నుండి ప్రత్యేక నెంబర్ పెట్టి, వాటి ద్వారా నగర పరిధిలో సి %డి వేస్టేజ్ సేకరించి, జొహరాపురం డంపింగ్ యార్డ్ వద్దనున్న సి %డి వేస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలిస్తామని చెప్పారు. తద్వారా రీసైక్లింగ్ ప్రక్రియ చేపట్టి పునర్వినియోగానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ట్రాక్టర్‌కు రూ.500, టిప్పర్‌కు రూ.1000 చొప్పున రవాణా రుసుము మాత్రమే ప్రజలు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఫలితంగా నగరంలో నిర్మాణపు వ్యర్థాలను లేకుండా చూడవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

**పశువులను రహదారులపై వదిలితే చర్యలు** నగర రహదారులపై పశువులను ఇకపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. రహదారులపై సంచరించే పశువులను ఆధీనంలోకి తీసుకొని, మూడు రోజుల్లోపు వచ్చిన యజమానులకు జరిమానా విధించి పశువులను అప్పగిస్తామని పేర్కొన్నారు. మూడు రోజుల్లోపు పశువులను తీసుకెళ్లని పక్షంలో వాటిని గోశాలకు తరలిస్తామన్నారు. వీధి శునకాల బెడద నివారణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను రోజువారీ సామర్థ్య సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**ప్రజలకు 24/7 కార్పొరేషన్ సేవలు** నగర ప్రజలకు 24 గంటలపాటు సేవలు అందించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందం, ఒక టోల్ ఫ్రీను త్వరలో ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. వాటిని ద్వారా తాగునీటి సమస్య, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ఇతరత్రా సేవలను సులువుగా పొందవచ్చని సూచించారు.

**పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్** నగరాభివృద్ధికి పన్నులు పెంచకుండా ప్రభుత్వాలు ఎంతగానో సహకరిస్తున్నాయని, ఆర్థికంగా బలంగా ఉంటేనే మౌలిక సదుపాయాల కల్పన, నగరాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పన్నులను కూడా కొంతమంది చెల్లించకపోవడం సమంజసం కాదని కమిషనర్ అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయం పన్నులే అని, ఏటా రూ.100 కోట్ల ఆదాయం నగరపాలకకు రావాల్సి ఉంటుందన్నారు. అయితే కొంతమంది పన్నుల చెల్లింపునకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తుందని, వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, వారికి పన్నుదారులు సహకరించి సత్వరమే తమ ఆస్తి, కొళాయి, ట్రేడ్, వినోద పన్ను బకాయిలను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, వీధి దీపాలు, గుంతలు పూడ్చటం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. నగరంలో తొలుత 9 పార్కులను ఎంపిక చేశామని, వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. వర్షపునీరు నిలవకుండా డ్రైనేజీ కాలువలు, రహదారులను పునః పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నగరానికి 60 ఎంఎల్‌డీల మురుగునీటి శుద్ధి కేంద్రాలు అవసరమని, 58 ఎంఎల్‌డీ ఎస్టీపీల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని, ఇంకా అవసరమైన 2 ఎంఎల్‌డీల ఎస్టీపికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అర్హులందరికీ ఇళ్లులకు దరఖాస్తు చేసుకోవాలి** నగరంలో ఇళ్ళులు లేని పేదలు గృహాల కోసం తమ స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. 2 సెంట్ల స్థలంతో పాటు నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, టిడ్కో నందు ఖాళీ గృహాలను సైతం కేటాయిస్తామని తెలిపారు. అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు** నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో వీధి వ్యాపారుల కోసం జోన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఇకపై వీధి వ్యాపారులు ఎక్కడబడితే అక్కడ వ్యాపారం చేసుకోకుండా, ఆమోదయోగ్యం ఉన్న ప్రదేశాల్లో వ్యాపారం చేసుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు. ఎవరి జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నామని, వీధి వ్యాపారులంతా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి కోరారు.

**సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిందే..** కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించాల్సినని, అందులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో స్థాయిలో ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు పాల్గొన్నారు.




## పొగాకు ఉత్పత్తులు సౌభాగ్య పాడి విక్రయిస్తే కఠిన చర్యలు పట్టణ ఎస్ఐ నగీనా



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని పలు పాఠశాలల సమీపంలోని దుకాణాలలో విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీస్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పొగాకు ఉత్పత్తులు, సౌభాగ్య పాడి అమ్మకాలపై నిఘా ఉంచారు. పట్టణఎస్ఐ షేక్ నగీన ఆధ్వర్యంలో సి ఓ పి టి ఏ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై నగీనా మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, సౌభాగ్య పాడిని దుకాణదారులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వహాబ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో 5 మందికి తల్లికి వందనం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 23 :** ఒకరు కాదు ఇద్దరు కాదు ముగ్గురు కానే కాదు ఏకంగా ఐదు మంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద 65 వేల రూపాయలు ఆ కుటుంబం ఖాతాలో జమ అయ్యాయి. బండి ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి సుపరి పరిపాలన లో భాగంగా బుధవారం అయ్యవారి కోడూరు గ్రామంలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటా కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి అనే మహిళను ప్రభుత్వం పథకాలు వివరాలను రాబట్టే ప్రయత్నం చేశారు. తనకు ఆరు మంది సంతానము అని తల్లికి వందనం పథకం కింద ఐదు మంది పిల్లలకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయల చొప్పున 65 వేల రూపాయలు నగదు వచ్చిందని ఆమె తెలిపారు. మరొకరికి తల్లికి వందనం పథకం కింద డబ్బు రాలేదని ఆమె ముమ్మడితో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి వివరాలను మహాలక్ష్మి ద్వారా సేకరించారు. సబ్సిడీ పథకం కింద గ్యాస్ సిలిండర్ రాలేదని ఆమె తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేరు ఎలా ఉందని ఉమ్మడి ఆమె దృష్టికి తెచ్చారు. బాబు పనితీరు బాగానే ఉందని మహాలక్ష్మి బదులు ఇచ్చారు. రాబోవు రోజుల్లో బాబును మరో మారు ముఖ్యమంత్రిగా చేయాలని అలాగే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కూడా మరోమారు ఆశీర్వదించాలని ముమ్మడి కృష్ణారెడ్డి మహిళకు విజ్ఞప్తి చేశారు.

# పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం





**అన్ని ఉద్యానవనాల స్థలాల్లో మొక్కలు నాటాలి**
**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యమివ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్ద మార్కెట్, పాతనగరం, సి.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో పలు పార్కులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో నగర పరిధిలో దాదాపు ముప్పై వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోజువారి ప్రణాళికతో ఈ ఏడాది ఆఖరుకు మొక్కలు నాటడం పూర్తి చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, పార్కు, ప్రభుత్వ, స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని, ప్రజలు సైతం తమ వంతు సహకారంగా మొక్కల సంరక్షణకు సహకరించాలని కమిషనర్ కోరారు. కాగా అంతకన్నా ముందు కమిషనర్.. పాత బస్టాండ్ అన్న క్యాంటీన్‌ను, సీతారామ్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆదిత్యనగర్ కొండారెడ్డి వద్దనున్న పార్కును పరిశీలించారు. లైటింగ్, వాటర్ ఫౌంటెన్‌ల మరమ్మత్తులు చేపట్టాలని, నైట్ వాచ్మెన్‌ను పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ట్రైనీ ఏఈ స్వాతి, కాంట్రాక్టర్ లక్ష్మి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల ఒత్తిడి వల్ల నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు

**కేజీబీవీ విద్యా సంస్థలలో సీట్లు రాకుండా పోతున్న పరిస్థితి ఏర్పడింది బీఎస్ఎఫ్, పి డి ఎస్ ఓ.**



**ఆదోని పల్లె వెలుగు జూలై 23** ఆదోని డివిజన్లో ప్రజా ప్రతినిధులు ఒత్తిడి వల్ల రిజర్వేషన్, ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ ద్వారా చదువుతున్న కొంతమంది విద్యార్థులకు ప్రభుత్వ కేజీబీవీ విద్యాసంస్థల్లో సీట్లు రాని పరిస్థితి ఏర్పడింది. పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్,బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ మాట్లాడుతూ ఆదోని డివిజన్ లో కొన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి కేజీబీవీ టీచర్స్ పైన, ప్రజా ప్రతినిధులు చెప్పిన వాళ్లకు సీట్లు ఇవ్వలేదు. అని, ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ పై అధికారుల నుండి భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆదోనిలో జరుగుతున్నటువంటి విద్యా వ్యవస్థలో లోపాలపై లోతుగా విచారణ చేసి ఎవరి తప్పు ఉంటే వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని డి ఎస్ ఎఫ్, పిడిఎస్ఓ విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము అంతేగాని కేవలం కొంతమంది చెప్పారు అని సీట్లు ఇవ్వలేదని స్థానికంగా ఉన్నటువంటి ప్రిన్సిపల్ పై, రాజకీయ ఒత్తిడుల పై అధికారుల నుండి తీసుకోవడం కరెక్ట్ కాదు. ఇలాంటివి జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి,అంతేకాని ఎవరో చెప్పారని సీట్లు ఇచ్చినట్లయితే రాను రోజుల్లో తల్లిదండ్రులను సమీకరించి ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులు, పిల్లలు, బాలింతలకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**చిన్నటేకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, పిల్లలు, బాలింతలకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళలు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు..పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోష్టికాహార లోపం లేకుండా చూడాలని, వారికి పోష్టికాహార కిట్లను పంపిణీ చేసి, వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పోష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే పిల్లలు, గర్భవతులకు అవసరమైన వైద్యసేవలు అందేలా పర్యవేక్షణ చేయాలన్నారు.. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న న్యూట్రీ గార్డెన్ లో కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా పండించాలని, తాజాగా పండించిన కూరగాయలను, ఆకుకూరలను అంగన్వాడి కేంద్రాలలో వినియోగించుకోవాలన్నారు.. అనంతరం వంట గదిలో పిల్లలకు వండిన ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు...



## రైతులు పంట బీమా చేసుకోవాలన్న వ్యవసాయ అధికారి



**సి.బెళగల్ పల్లె వెలుగు జులై** సి బెళగల్ మండలంలోని ఎనగండ్ల మరియు సంఘాల గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ కంది మిరప మరియు ఉల్లి వర్రీ పంటలకు ఈనెల చివరివరకు%త్రీ% మంత్ర స్పెషల్ బీమా ఉంది రైతులు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా తెలిపారు కంది పంటకు ఎకరముకు 44 రూపాయలు మిరపకు 360 వర్రీ పంటకు 80 ఉల్లి పంటకు 90 రూపాయల కావున రైతు సోదరులందరూ పంటలకు పంట బీమా చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వివిఏ సునీత ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ఈశ్వర రైతులు పాల్గొన్నారు

# అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు(సిపిఎం)

## కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కేరళ సిపిఎం మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం డివిజన్ కార్యదర్శి జే, మోహన్ అన్నారు



**గూడూరు పల్లెవెలుగు జూలై** గూడూరులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది, ముందుగా అనారోగ్యంతో మృతి చెందిన కేరళ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కేరళ సిపిఎం మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్రపటానికి సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్,మండల కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్ మాట్లాడుతూ. అచ్యుతానందన్ పదహారేళ్ళ వయసులోనే స్వాతంత్రం పోరాటంలో పాల్గొనడం జరిగింది 18 ఏళ్ల వయసుకే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకొని కేరళ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను నిర్మించడమే కాకుండా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ చీలిక వస్తే అక్కడి నుండి బయటకు వచ్చిన 34 మంది సభ్యులలో అచ్యుతానందం ఒకరని, సిపిఎం పార్టీ ఏర్పాటులో అచ్యుతానందన్ కీలక పాత్ర పోషించారని నాటి నుండి అనేక ప్రజా పోరాటాలు చేస్తూ సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులుగా కేంద్ర కమిటీ సభ్యులుగా కేరళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అచ్యుతానందన్ పనిచేశారని. ఆయన ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులుఎదుర్కొని ప్రజలకు సేవ చేయడమే పనిగా పెట్టుకుని 44 ఏళ్ల వయస్సులో కేరళలో ఎమ్మెల్యేగా గెలిచి, లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ తరఫున మూడుసార్లు కేరళ ప్రతిపక్ష నేతగా వ్యవహరించాదాని, 2006 నుండి 2011 వరకు దేశంలోనే అతిపెద్ద వయస్కుడిగా 82 ఏళ్ల లో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని, కేరళలో ఐటీ ని స్థాపించి ఎంతో మందినిరుద్యోగులకు ఉద్యోగులుగా మార్చి కేరళ అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత అచ్యుతానందన్ కు దక్కుతుందని, అటువంటి నాయకుని మరణం ఇటు ప్రజా పోరాటాలకు అటు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని, అటువంటి నాయకుల ఆశయాలను కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మధు మద్దిలేటి హమాలి సంఘం నాయకులు సుంకన్న అయ్యవారు మదిలేటి భూత రామాంజనేయులు, అంజి, మల్లికార్జున శేఖర్ గజ్జలన్న వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## ధ్యానం యోగతో ప్రశాంత జీవనం ప్రధాన: ఉపాధ్యాయుడు వీరరాఘ వయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం శ్వాస మీద ధ్యాస యోగ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు రాజు గ తిరుపతి నుండి వచ్చి విద్యార్థులకు ధ్యానం మరియు యోగా గురించి వివరిస్తూ వారి మానసిక ప్రశాంతతకు మరియు జ్ఞాపక శక్తి పెరుగుదలకు అవసరమైనటువంటి విషయాలు వివరించారు. ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత పెరిగి ఆలోచన శక్తి మరియు ఏకాగ్రత శక్తి పెరిగి విద్యార్థులు వారి చదువు మరియు దైనందిన కార్యక్రమాల్లో అభివృద్ధి సాధిస్తారని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య మాట్లాడుతూ యోగాతో ధ్యానంతో విద్యార్థులలో ఏకాగ్రత పెరిగి చదువుపై ధ్యాస వస్తుందన్నారు ప్రతి విద్యార్థి ప్రతిరోజు యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన ప్రభుత్వ ధ్యేయం.... తహసిల్దార్ మల్లికార్జున రావు.




**రుద్రవరం. పల్లె వెలుగు :** పేదరిక నిర్మూలన ప్రభుత్వ ధ్యేయమని తహసిల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రం రుద్రవరంలోని మొదటి సచివాలయంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా %పూ%4 కార్యక్రమం నిర్వహించామని తహసిల్దార్ మల్లికార్జున రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన ధ్యేయంగా %జూ%4 సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఫీల్డ్ సర్వే ద్వారా అధికారులు ఎంపిక ప్రక్రియ ఆధారంగా గ్రామంలోని 193 బంగారు కుటుంబాలను ఎంపిక చేశారన్నారు. అదేవిధంగా 32 మార్గదర్శక కుటుంబాలు కూడా ఎంపిక చేసామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బైరి విజయలక్ష్మి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, నాయకులు పోలా గురుమూర్తి, అల్లడి శేఖర్, కొమ్మలపాటి రాజారావు, బైరి బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున రెడ్డి, గోపాల్ వీఆర్వోలు సంజీవరెడ్డి, నరసింహ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి, భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలి.



**రుద్రవరం.పల్లె వెలుగు:** భూసార పరీక్షలు, పంట మార్పిడి పద్ధతుల ద్వారా రైతులు పంటలు సాగు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ చెన్నయ్య తెలిపారు. బుధవారం మండలం లోని తిమ్మనపల్లి గ్రామం లో ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ ,వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరెడ్డి రుద్రవరం మండల వ్యవసాయ అధికారి జి,సుమతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం లో భాగంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ రైతులకు సాగులో మెలకువలు యాజమాన్య పద్ధతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయము ఏ విధంగా పెంపొందించుకోవాలనే విషయాలు చర్చించడం జరిగినది అన్నారు.రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులు వినియోగము పంట మార్పిడి పద్ధతులు కాలనుగుణంగా వచ్చే తెగుళ్లు మరియు పురుగుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, పహిమతబస్సుమ్ రైతు సేవ కేంద్రాల సిబ్బంది జయ కృష్ణ, విజయ రాణి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** యూరియా అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ శేఖర్ తెలిపారు. బుధవారం మండలం వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో మండలంలోని ఎరువులు, పురుగు మందుల విత్తనాల డీలర్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ మాట్లాడుతూ యూరియా అధిక ధరలకు అమ్మినట్లయితే లైసెన్సులు రద్దు చేయబడతాయని హెచ్చరించడమైనది ప్రతి డీలరు ఎరువులు పురుగు మందులు విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే అమ్మాలని తెలిపారు. కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. అలాగే స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్స్ తప్పనిసరిగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. డీలర్లు అందరూ తప్పనిసరిగా నెలవారి స్టాక్ రిపోర్టు కచ్చితంగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి అందజేయాలని తెలియజేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు అందచేయాలని డీలర్లకు సూచించడమైనది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు పహిమా తబస్సుమ్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

## బైకుపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు.

**రుద్రవరం. పల్లె వెలుగు:** మండలంలోని నరసాపురం గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ పైనుంచి పడి దస్తగిరి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు టి లింగం దిన్నె గ్రామానికి చెందిన దస్తగిరి బుధవారం మోటార్ సైకిల్ పై ఆళ్లగడ్డకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా నరసాపురం గ్రామ సమీపంలోని నేరేడు తోట దగ్గర బైకు అదుపుతప్పి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి అన్నారు. దీంతో అతన్ని వెంటనే 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

## "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమ



**శిరివెళ్ళ : పల్లె వెలుగు-**మండలంలోని బోయలకుంట్ల గ్రామంలో 23 వ తేదీన బుధవారం నాడు బాబు షూరిటిబిమోసం గ్యారెంటీ అని సభ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి ఏ విధంగా మోసం చేసిందో ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ళ మండల ఎంపీపీ నాయక్ మెహమ్మద్ వషిం, జడ్పీటీసీ, మండల పార్టీ ప్రెసిడెంట్ ఇందూరి ప్రతాపరెడ్డి ,ఆయా గ్రామ సర్పంచులు పెద్ది రమణయ్య, జింకల నాగన్న, జింకల శివలింగం, మాజీ ఆలయ చైర్మన్ రామాంజనేయరెడ్డి, ఉపాధ్యక్షులుబసాపురం అబ్దుల్ సలాం శిరివెళ్ళ గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్- మహాదేవపురం సర్పంచ్ పెద్ది రమణయ్య మహమ్మద్ నాయక్ క్ వసీం ఎంపీపీ -నరహరి ఎంపీటీసీలు, వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంత్‌కు తీవ్ర గాయం.. నొప్పితో విలవిల్లాడిపోయిన యువ బ్యాటర్..

బుధవారం మాంచెస్టర్‌లో ప్రారంభమైన భారత్, ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్‌లో మొదటి రోజు రిషబ్ పంత్ తీవ్రంగా గాయపడి రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరిగాడు. చివరి సెషన్‌లో క్రిస్ వోక్స్ వేసిన బంతిని పంత్ రివర్స్ స్వీప్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, బంతి బ్యాట్ ఎడ్జ్‌కు తగిలి పంత్ కుడి కాలు పాదానికి బలంగా తాకింది.

## జమియత్ ఉలమా-ఎ-హింద్ సభ్యత్వ నమోదుపై ఉలమా ఇమాముల సంఘం సమావేశం.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లాలో ఈరోజు, జమియత్ ఉలమా-ఎ-హింద్ సంస్థలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయడంపై చర్చించేందుకు ఉలమా ఇమాముల సంఘం నంద్యాల పెద్దలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉలమాలు జమియత్ ఉలమా-ఎ-హింద్ యొక్క చరిత్ర, లక్ష్యాలు, మరియు దేశ నిర్మాణంలో దాని పాత్ర గురించి వివరంగా చర్చించారు. సంస్థ చేపడుతున్న సామాజిక, విద్యా, మరియు సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా, సమావేశానికి హాజరైన ఉలమా ఇమాముల సంఘం నంద్యాల అధ్యక్షులు హాఫిజ్ అంజద్ బాషా సిద్దీఖీ మాట్లాడుతూ, "జమియత్ ఉలమా-ఎ-హింద్ ఒక చారిత్రాత్మక సంస్థ అని తెలిపారు. దీని సభ్యత్వ నమోదు ద్వారా ముస్లిం సమాజం మరింత సంఘటితం కావడానికి, మరియు దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయడానికి అవకాశం లభిస్తుందని అన్నారు. నంద్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాము," అని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి మరియు ప్రజలలో అవగాహన కల్పించడానికి ముఫ్తీ ముహమ్మద్ రఫీ ఖాస్మీ ని అడ్హాక్ కమిటీ కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగిందన్నారు . అదే విధంగా ప్రత్యేకంగా నంద్యాల టౌన్ లో మదర్సా మరియు మసీదు నిర్మాణాలు, నిర్వహణల పేరుతో జరుగుతున్నటువంటి అక్రమాలు, మోసాల గురించి చర్చించడం జరిగింది. ఇక పై ఇటువంటి మోసాలు అక్రమాలు సహించేది లేదని, ఎవరైనా మదర్సా మరియు మసీదుల పేరుతో అక్రమంగా చందాలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. సమావేశంలో మౌలానా మహబూబ్ బాషా ,హాఫిజ్ అబ్దుల్ హాది ,ముఫ్తీ ముహమ్మద్ రఫీ ఖాస్మీ ,మౌలానా అబ్దుర్ రహ్మాన్ రషాది ,హాఫిజ్ అబ్దుస్సలామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ స్ఫూర్తితో కడప ఉక్కును సాధిద్దాం.

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్




**(జమ్మలమడుగు జులై 23 పల్లె వెలు)** దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే అమరుడైన యోధుడు చంద్రశేఖర్ అజాద్ అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.చంద్రశేఖర్ ఆజాద్ జయంతి పురస్కరించుకొని జమ్మలమడుగు లో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చంద్రశేఖర్ అజాద్ కు స్వతంత్ర్య కాంక్ష చిన్నప్పటి నుండి ఉన్నదని ఆయన పేరు చివర ఆజాద్ అని పెట్టుకున్నాడు అంటే దేశ స్వాతంత్ర్యం పట్ల మక్కువ ప్రేమ అర్థం అవుతుందని అన్నారు.స్వతంత్ర్య పోరాటంలో ఆజాద్ పాత్ర చిరస్మరణీయం అన్నారు.దేశం కోసం అమరైనరువంటి త్యాగధనులని కేంద్రం గుర్తించడం లేదన్నారు.చంద్రశేఖర్ అజాద్ స్పూర్తితో కడప ఉక్కు కోసం యువత పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు.విభజన చట్టంలో హామీ అయిన కడప ఉక్కు పట్ల కేంద్రం వివక్షత చూపుతున్నది అన్నారు.కరువు,వలసలు తో అల్లాడుతున్న రాయలసీమ కు భారీ ఉక్కు పరిశ్రమ అవసరం అన్నారు.కానీ కేంద్ర ఈ ప్రాంతంలో కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదు అన్నారు.కడప

## క్షుద్బాధతో భిక్షాందేహి అని చేయి చాపితే ఛీదరించుకుంటున్నారు దొంగ బాబాలు చేయిచాపి చాపకముందే కోట్లు కుమ్మరిస్తారు



**ఆలేరు జూలై 23 పల్లె వెలుగు** తినేందుకు ఏమిలేక ఆకలై అడిగితే అది ముష్టేనట బడా బాబులు అడిగితే అది భక్తేనటకొబ్బరి కాయలు, పూలదండలు అమ్మేవాళ్ళ వద్ద గీచిగీచి బేరాలాడుతుంటారు దేవుడి హుండీలో దక్షిణ పూజ టిక్కెట్ వద్ద బేరసారాలు గుర్తుకురావంటారు విలాసవంతమైన సూపర్ మార్కెట్లో సరకులు కొని మారు మాట్లాడకుండా బిల్లు కట్టుతారు చిన్న చితక కిరాణా కొట్టులో గీచిగీచి బేరంఆడి సరకులు కొని బిల్లు కట్టుతారుఎందుకనోఈ వ్యవస్థ మారాలని కోరుకుంటూరచన ??మంజుల పత్తిపాటి.మాజీ డైరెక్టర్ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .యాదాద్రి భువనగిరి జిల్లా,తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218

## గూడూరులో ఎమ్మార్వో కార్యాలయం నిర్మాణం జరిగేనా

**గూడూరు పల్లెవెలుగు జూలై** గూడూరు మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం శిథిలమై దాదాపు 13 సంవత్సరాలు గడిచిన పట్టించుకోలేని నాయకులు అధికారులు. నాయకులు అధికారులు మారిన ఎమ్మార్వో కార్యాలయం నిర్మాణం కాలేదు,గూడూరు మండలం సమస్యలకు నిలయంగా మారింది. గూడూరు పట్టణంలోని నడిబొడ్డులో తహసీల్దార్ సబ్ ట్రెజరీ కార్యాలయాలున్నాయి గూడూరు రెవెన్యూ పరిధిలో గల అన్ని గ్రామాలకు చెందిన వేలమంది ప్రజలు రైతులు నిత్యం సమస్యలతో గూడూరు ఎమ్మార్వో కార్యాలయానికి వస్తున్నారు కానీ గూడూరు ఎమ్మార్వో కు సొంత భవనం లేకపోవడంతో బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన భవనంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు, 40 ఏళ్ల క్రితం గూడూరు ఎమ్మార్వో కార్యాలయాన్ని నిర్మించారు నిర్మించిన ఎమ్మార్వో కార్యాలయం పూర్తిగా కూలి పోయింది గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ నూతన ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణం చేపడతానని చెప్పిన అది నెరవేరలేదు, మరి ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హయాంలో అయినా నిర్మాణం జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రస్తుతం బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించిన భవనం తడిసి పైకప్పు నుంచి నీళ్లు కారుతున్నాయి. వర్షపు నీరు పైకప్పు నుంచి కారడంతో ఎమ్మార్వో కార్యాలయంలో రికార్డుల రూములో నిల్వఉన్న పత్రాలపై వర్షపు నీళ్ళు పడి తడిసిపోతున్నాయని, సొంత భవనం లేకపోవడంతో రికార్డులు పూర్తిగా ధ్వంసం అయ్యే పరిస్థితి నెలకొందని . ఇకనైనా కలెక్టర్ గారు, మరి నాయకులు నూతన ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు, రైతులు ఆశిస్తున్నారు



# ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను మోసం చేసిన చంద్రబాబు

## వైయస్సార్ పి ఇన్చార్జి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 23** "ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు మహిళలకోసం ఇచ్చిన హామీలను ఇప్పుడు నీటిలో కలుపుతున్నారు. 'ఆడబిడ్డ నిధి' పేరిట ఇంటింటా బాండ్లు పంపించి, వాగ్దానాల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయిని కూడా ఇవ్వకుండా మహిళలను దారుణంగా మోసం చేశారు" అంటూ మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక తీవ్రంగా స్పందించారు. మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ "టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 చొప్పున 'ఆడబిడ్డ నిధి' పేరిట ఏటా రూ. 18,000 చెల్లిస్తామని హామీ ఇచ్చింది. సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొనబడిన ఈ హామీని అమలు చేయకుండా ప్రభుత్వం మొసలి కన్నీళ్లు కార్చడం బాధాకరం. తొలి ఏడాది కింద బకాయిగా ఉండాల్సిన మొత్తం రూ. 32,400 కోట్లు ఎగ్గొట్టి, రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల హక్కులు హరించడమే కాదు.. వారికి వెన్నుపోటు పొడిచిన చర్య" అని మండిపడ్డారు. రాష్ట్రంలోని మహిళలు ఈ ఏడాదైనా ఆ నిధులు అందుతాయనే ఆశగా ఎదురు చూస్తుండగా.. కూటమి ప్రభుత్వంలోని కీలక మంత్రి అచ్చెన్నాయుడు "ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాల్సి వస్తుంది" అని చేసిన వ్యాఖ్యలు పుణ్యమా అని ఆశలన్నీ ఆవిరయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత 13 నెలల్లో మొత్తం రూ. 35,100 కోట్ల మేర ఆడబిడ్డ నిధిని రాష్ట్రంలోని మహిళలు కోల్పోయినట్లు గుర్తు చేశారు. చంద్రబాబు , లోకేశ్ సహా టీడీపీ నేతలు ఎన్నికల నాటికి ప్రజల ఇళ్లకు వెళ్లి ఈ పథకాన్ని గ్యారంటీగా అమలు చేస్తామని చెబుతూ 'గ్యారంటీ కార్డులు' పంపిణీ చేశారని కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నెల కూడా అమలు చేయకపోవడం కూటమి మోసాలకు పరాకాష్ట అని ఆమె విమర్శించారు. పైగా కర్నూలులో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఈ పథకాన్ని 2029 వరకు అమలు చేయబోమని సంకేతాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అంటే.. ఆడబిడ్డ నిధి పథకాన్ని వాయిదా వేయడం కాదు, పూర్తిగా విరమించాలన్న వ్యూహంతోనే ముందుకెళు_న్నారని బుట్టా రేణుక ఆరోపించారు. "ఇది కేవలం ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి ఓట్లు కొట్టుకునే కుట్ర మాత్రమే. మహిళలను మోసం చేసి అధికారాన్ని భద్రం చేసుకున్న చంద్రబాబు గారు ప్రభుత్వం.. ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి లేకుండా సాకుల వెతకడం ప్రారంభించింది. రాష్ట్రంలోని సుమారు 1.80 కోట్ల మహిళలకు నెలకు రూ. 1500 చొప్పున 13 నెలల కాలంలో రూ. 35,100 కోట్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. కానీ ప్రభుత్వం చేతులెత్తేయడం తీవ్ర దురదృష్టకరం" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రముఖ సంక్షేమ పథకాల అమలులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను ఆమె ఉదహరించారు. "2019 ఎన్నికలకు ముందు వైయస్ జగన్ గారు ఇచ్చిన హామీలను ఒక్కటంటే ఒక్కటి కూడా నిలిపివేయకుండా నవరత్నాల రూపంలో అమలు చేశారు. టీడీపీ నేతలు అప్పుడు రాష్ట్రం శ్రీలంకలా అవుతుందని దుష్ప్రచారం చేసినా.. మన నాయకుడు జగన్ 78,94,169 మంది మహిళలకు వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రూ. 25,570 కోట్లు చెల్లించారు. వైయస్సార్ చేయూత ద్వారా 26,98,931 మంది మహిళలకు రూ. 19,189 కోట్ల లబ్ధిని అందించారు. ఈ రెండు పథకాలను ఇప్పుడు కూటమి ప్రభుత్వం రద్దు చేయడం మహిళలపై జరిగిన మరో ఘోర న్యాయహీనత" అని రేణుక విమర్శించారు. "డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా మహిళలకు ఇంటికే సంక్షేమాన్ని తీసుకెళ్లిన పాలకుడు వైయస్ జగన్ మాత్రమే. గత పాలనలో ప్రతి అడుగులోనూ మహిళలకు అండగా నిలబడ్డ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి పాలన మళ్లీ రావాల్సిన అవసరం రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉంది. మళ్లీ వైఎస్ జగన్ చేతిలోనే మహిళలకు న్యాయం జరుగుతుంది" అంటూ ఆమె పేర్కొన్నారు.



## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం:



**శిరివెళ్ళ :-** మండల పరిధిలోని జీనేపల్లి గ్రామంలో 23వ తేదీన బుధవారం గ్రామ సర్పంచ్ దగడ మహేశ్వరి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆళ్లగడ్డ : పల్లె వెలుగు- మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే ఉద్దేశంతోనే బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకమందు ఏవైతే హామీలు చంద్రబాబు నాయుడు ఇచ్చారో అవి నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నా రని,హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని మాట తప్పకుం డా,మడమ తిప్పకుండా నెరవేర్చారని కొనియాడారు. అలాగే చంద్రబాబు మోసపు హామీలను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు వివిధ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాయక్ మెహమ్మద్ వసీం, మండల వైఎస్సార్సీపీ ఇందూరి ప్రతాపరెడ్డి, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు నంద్యాల జిల్లా- ఉపాధ్యక్షులు.అబ్దుల్ సలాం, ఉప సర్పంచ్.ఇంతియాజ్ చీమల రమేష్. ఎంపీపీ మహమ్మద్ నాయక్ వసీం -కైప రఘునాథరెడ్డి, కందుల ప్రసాద్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు, గంగుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలి

## తెలుగుదేశం పార్టీ మంత్రి వర్గ విస్తరణ లో రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలి

### సమతా సైనిక్ దళ్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 23** తెలుగుదేశం పార్టీ మంత్రి వర్గ విస్తరణ లో భాగంగా వెనకబడిన రాయలసీమ ప్రాంతం నుండి ఎమ్మిగనూరు శాసనసభ సభ్యులు జయనగేశ్వరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రము లో జరుగుతున్న అభివృద్ధికి సంక్షేమం ఒక ఎత్తు అయితే ఎమ్మిగనూరు నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధికి సంక్షేమం రాష్టానికి అభినందనీయం అని రంగయ్య తెలిపారు. తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి నుండి ఇప్పటి వరకు కూడా తెలుగుదేశం పార్టీ జెండా ను భుజాలపై దించకుండా పార్టీ శ్రేణులను పార్టీ ని ఒంటి చేతితో మోస్తూ ఎమ్మిగనూరు నియోజకవర్గం ని తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మార్చిన ఘనత మా ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి ది అని తెలిపారు.ప్రతి రోజు ఎండ వాన అని చూడకుండా ప్రతీ క్షణం ప్రజల సమస్యలను తెలుసుకోడానికి గ్రామ గ్రామం తిరుగుతూ పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపుతూ తిరుగులేని పార్టీ గా ఆవిర్భావం చేస్తున్న మా ఎమ్మెల్యే కి మంత్రి పదవి తప్పకుండ కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధినేత లను డిమాండ్ చేశారు. రాయలసీమ కు ఇప్పుడు ఇలా కష్టపడే నాయకులు అవసరం అని తెలిపారు. దళితుల పక్షాన నిలబడి అన్నీ రకాల సహాయ సహకారాలు అందిస్తూ మమల్ని అక్కున చేర్చుకుంటున్న మా ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా సమతా సైనిక్ దళ్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ నాయకులు పాల్గొన్నారు




## జర్నలిస్టు కుటుంబాలకి ప్రభుత్వాలు ఆదుకోవాలి

### ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 23** ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన టీవీ5 రిపోర్టర్ మక్బూల్ ను పరామశించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు ఆర్థిక సాయం5000 రూపాయలు అందజేశారు



## పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి.



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 23** రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని గుడికల్, నాగలాపురం గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఫీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శశిధర్ %+ఎ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ూా% సోమన్న %ఖ% కిరణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**భూపాలపల్లి జులై 23 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు.ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనేపై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్, ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు.ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనేపై అధికారులకు తెలుపాలని సూచించారు.గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సి న ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వ్యాధులు. ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి వైద్యులు డా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వసతి గృహాల బాట పట్టిన ప్రత్యేక అధికారులు

### విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన జిల్లా కలెక్టర్ కు నివేదిక

**భూపాలపల్లి జూలై 23 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక అధికారులు హాస్టళ్లను సందర్శించారు.విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి, హాస్టల్ శుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు



హాస్టల్ వంటగదులు, భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు,హాజరు పట్టికలు,మరుగుదొడ్లు,మంచినీటి పరిస్థితిని పరీక్షించారు.అవసరమైన మార్పులు, మెరుగుదలలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నారు.ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా, ఆరోగ్యంగా, శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు.విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.



## ఇంటి నిర్మాణం కోసం సిమెంటు అందజేత

**తలకొండపల్లి జూలై 23 (పల్లె వెలుగు దినపత్రిక)**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో చుక్కాపూర్ గ్రామపంచాయతీకి చెందిన వరికుప్పల సాయిలు %ం/శీ% చంద్రయ్య రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోవడంతో ఫెన్సింగ్ కొరకుసిమెంట్ ఇవ్వడం జరిగింది ఈ రోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ట్రస్టు ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న గారికి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ తాజా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ అధ్యక్షులు మల్లేష్ మల్లారెడ్డి లింగయ్య మల్లేష్ భిక్షమాచారి కరుణాకర్ రెడ్డి లక్ష్మమ్మ నరసింహ భాషతదితరులు పాల్గొన్నారు



# మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానానల ఏర్పాటు



## - పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి జూలై 23 పల్లె వెలుగు ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ,నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకురాలుగా ఉన్న మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు. 2029 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఏకైక లక్ష్యంగా మీనాక్షి నటరాజన్ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే అసెంబ్లీని ముట్టడి చేస్తాం

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

## పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్



**వెల్దండ జూలై 23 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రము లో పి డి ఎస్ యు విద్యార్థి సంఘ%శీ% ఆధ్వర్యంలో వెల్దండ స్కూల్స్ జూనియర్ కాలేజ్ లు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని, గురుకుల సమస్యలు పరిష్కరించాలని ఇంకా ఇతర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ , అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %ూణూఖ% నాయకులు వినోద్ కార్తీక్ అనిల్ రామ్ , సాయి నితిన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నియోజకవర్గానికి మంత్రులు వచ్చేది అభివృద్ధి కోసమే

**- అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు..**

**- 18 నెలల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటికి కనబడడం లేదా టిఆర్ఎస్ నేతలకు..!**

**- కొత్తపల్లిగోరి, టేకుమట్ల నూతన మండలాల్లో ఎంపీడీవో, ఎమ్మార్వో బిల్డింగులను నిర్మిస్తున్నాం..**

**- రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ రెండు పడక గదుల ఇళ్లను ఇస్తున్నాం..**

**- పెద్దకుంటపల్లిలో మీరిచ్చిన రెండు పడకల గదుల ఇళ్లు అమ్ముకున్న మీ నేతల నుండి ఇళ్లను రికవరీ చేసి, నిజమైన పేదలకు కేటాయిస్తాం..**

**- లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నియోజకవర్గానికి చుక్కనీరు రాలేదు..**

**- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు..**

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ను గెలిపించి, బీఆర్ఎస్ ను బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**- పదేళ్ల మీ పాలనలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరా ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడేది..**

**భూపాలపల్లి జూలై 23 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గానికి మంత్రులు వచ్చేది అభివృద్ధి కోసమేనని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్లలో చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను మా ప్రజా ప్రభుత్వ ఏర్పడిన పద్దెనిమిది నెలల్లోనే చూపించామని ఎమ్మెల్యే అన్నారు. అకాల వర్షాలతో మొరంచపల్లి, వెంకటేశ్వర్లపల్లి, గుమ్మడవెల్లి, కుందనపల్లి తో పాటు మరికొన్ని ఊర్లు నీట మునిగి, వరదల్లో మనుషులు కొట్టుకుపోయే అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కనీసం సాయం చేయకపోక పరామర్శకు కూడా రాలేదని విమర్శించారు. ఇప్పుడు మాజీ మంత్రి కేటీఆర్ భూపాలపల్లికి ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. పద్దెనిమిది నెలల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటికి కనబడడం లేదా బీఆర్ఎస్ నేతలకని ఎద్దేవా చేశారు. కొత్తపల్లిగోరి, టేకుమట్ల నూతన మండలాల్లో ఎంపీడీవో, ఎమ్మార్వో బిల్డింగులను నిర్మిస్తున్నామన్నారు. మొన్ననే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా తాత్కాలిక భవనంలో పోలీస్ స్టేషన్ ను ప్రారంభినట్లు తెలిపారు. కొత్తపల్లిగోరి లో త్వరలోనే శాశ్వత పోలీస్ స్టేషన్ భవనానికి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఇతర అన్ని శాఖల భవనాలకు అవసరమైన స్థలాలను గుర్తించి వాటిని కూడా ప్రారంభిస్తామన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ రెండు పడక గదుల ఇళ్లను ఇస్తున్నామన్నారు. అదేవిధంగా, మరో 102 మంది నిరుపేదలను ఇళ్లకోసం దరఖాస్తులు చేసుకోమన్నాం, వారందరికీ త్వరలో ఇళ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మీ ప్రభుత్వ హయాంలో పెద్దకుంటపల్లిలో మీరిచ్చిన రెండు పడకల గదుల ఇళ్లు అమ్ముకున్న మీ నేతల నుండి ఇళ్లను రికవరీ చేసి, నిజమైన పేదలకు కేటాయిస్తామని అన్నారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నియోజకవర్గానికి చుక్కనీరు రాలేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ను గెలిపించి, బీఆర్ఎస్ ను బొంద పెట్టడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పదేళ్ల మీ ప్రభుత్వ పాలనలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరా ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడేదని ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు.



# మంత్రి ఉత్తమ్ గారి చేతుల మీదుగా "ఉత్తమ్ సైన్యం తెలంగాణ" లోగో ఆవిష్కరణ ?






**హైదరాబాద్ జూలై 23 పల్లె వెలుగు దినపత్రిక:**ఈరోజు హైదరాబాద్లోని మంత్రి నివాసంలో,లి మన ప్రజానేత, అభివృద్ధి రథసారథి, రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగాలి ఉత్తమ్ సైన్యం తెలంగాణ" సోషల్ మీడియా లోగోను వైభవంగా ఆవిష్కరించడం జరిగింది.లిఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ"మంత్రి ఉత్తమ్ గారు సూర్యాపేట జిల్లాలో చేపడుతున్న వేల కోట్ల అభివృద్ధి పనులనులిప్రతి పౌరునికీ అందించాలనేలి లక్ష్యంతో,సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలనులిఉత్తమ్ సైన్యం తెలంగాణలో బలంగా నడిపిస్తోంది అని వారు అన్నారు.లికాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలులిప్రజల మధ్యకు చేరేలా ఈ వేదిక పనిచేస్తుంది" అని పేర్కొన్నారు.లిఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులులిటీపీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషాలిమండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజులిఉత్తమ్ సైన్యం తెలంగాణ" వ్యవస్థాపకులు ఈడ్పుగంటి మోహన్లిపట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావులిపట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి మరియు 3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి శివలిపట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి నామని చంద్రశేఖర్లికాంగ్రెస్ కార్యకర్త నజీర్ అహ్మద్మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి- ప్రమాదాలను నివారించండి.



**హైదరాబాద్ జూలై 23 (పల్లెవెలుగుదినపత్రిక):** భారీ వర్షసూచనతో ప్రజలకు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి పలు సూచనలు. ప్రజల అప్రమత్తతే ప్రమాదాల నివారణకు ఆయుధమన్నారు వనస్థలిపురం డివిజను కాంగ్రెస్ కార్పొరేటర్ శ్రీ.రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున్న ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైతేనే ఇళ్లలోంచి బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు శ్రీ వెంకన్న గారు ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా, మున్సిపల్, పోలీస్ శాఖలు నిరంతరం వాతావరణశాఖ సూచనలు పాటిస్తూ... ముంపు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉన్నారని... అత్యవసర పరిస్థితుల్లో వారి సేవలు వినియోగించుకోవాలని వనస్థలిపురం ప్రజలకు సూచించారు. ఎల్బీనగర్ వనస్థలిపురం డివిజన్లో కురుస్తున్న భారీ వర్షాలకు కొన్ని సూచనలు ఉన్నాయని... అందువల్ల కాంగ్రెస్ శ్రేణులు వాన బాధితులకు అండగా ఉండాలని శ్రీ.రాగుల వెంకటేశ్వర రెడ్డి. కోరారు. అధికారులతో నిరంతరం వర్ష ప్రభావంపై ఫోన్లో మాట్లాడారు. ముఖ్యంగా చిన్నారులు విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలి. నిత్యవసరాల కొరత, వృద్ధులకు మందుల కొరత లేకుండా కుటుంబ సభ్యులు సహకరించాలని శ్రీ.వెంకన్న సూచించారు. పంట నష్టపోయిన రైతులకు... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలకు బయపడకుండా జాగ్రత్తగా ఉండాలని శ్రీ.రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు.

# కల్వకుర్తి ఆర్డిఓ గారికి వినతిపత్రం



**కల్వకుర్తి జులై 23 పల్లె వెలుగు దినపత్రిక** చెన్నకేశవ స్వామి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మా కుటుంబాన్ని దూరం పెట్టాలని చూస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని %=ఋా, ఋ్రా, జ×, వీ=ా, ా×% లకు వినతిపత్రం అందజేశారు వెల్దండ మండలం కొట్ర గ్రామంలో వచ్చేనెల 2,3,4 తేదీలలో మాల కులస్తులు మొత్తం అంతా కలిసి చెన్నకేశవ స్వామి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇ కార్యక్రమాన్నికి నీరటి జంగయ్య కుటుంబాన్ని దూరం పెట్టాలని వేంకటేశ్వర రావు మాజీ సర్పంచ్ నాయకత్వంలో శ్యాంపూరి చెన్నయ్య, నీరటీ రాములు, నీరటి శ్రీనివాసులు, శ్యాంపూరి మల్లయ్యలు కుల బహిష్కరణ చేయాలని చూస్తున్నట్లు నీరటీ జంగయ్య పెద్ద కుమారుడు నీరటీ రమేష్ లు తెలిపారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి %=ఋా - ఋ్రా% గార్లకు, వెల్దండ %జ×, ా×, వీ=ా% గార్లకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన .. మండల్ న్యాయ సేవా సాధికారత సభ్యులు

**నాగల్ గిద్ద మండలం మొర్గి మోడల్ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలతో మాట్లాడుతున్న న్యాయ సేవ సాధికారత సభ్యులు..**




**నారాయణఖేడ్ జులై /23/ పల్లె వెలుగు** మండల పరిధిలోని మొర్గి మోడల్ బాలికల వసతి గృహాన్ని బుధవారం నారాయణఖేడ్ న్యాయ సేవ సాధికారత సంస్థ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మంథని ఆదేశాల మేరకు న్యాయ సేవా సాధికారత సభ్యులు ఎం ఎల్ ఎస్ సి ప్యానెల్ అడ్వకేట్ చంద్రశేఖర్ సుధాకర్ రాజు నాయకులు హాస్టల్ ను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఇతర ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు వారి వెంట ఏఎస్ఐ రవికుమార్ ఎమ్మెల్యే సిబ్బంది ఉన్నారు

# భారతీయ జనతా పార్టీ మండల కార్యాల



**మాడుగుల జులై23 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండలం భారతీయ జనతా పార్టీ మండలఅధ్యక్షులు పెద్దయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు, హాజరై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞానంతో కూడిన దిశా నిర్దేశం చేశారు, పార్టీ విజయానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి! ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కండె హరిప్రసాద్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గౌని మల్లేష్ గౌడ్, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ గోరేటి నరసింహ, రాష్ట్ర నాయకులు మట్ట వెంకటేష్, మరియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూలై 23 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.పొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు.సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు.వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద నిలబడరాదని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు.వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608 కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు కారుమబ్బులు కమ్ముకుని, భారీ శబ్దాలు, కళ్ల మిరుమిట్లు గొలిపే మెరుపులు, శబ్దాలు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిడుగుపాటుకు ప్రజలు, పశువులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉండే వారు పిడుగుపాటుకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక కుండా ఇంటిపట్టునే ఉండాలని తెలిపారు.

**పిడుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదని, భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలని అన్నారు. పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది కాబట్టి ముడుచుకుని కూర్చోవాలన్నారు. మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుందని వివరించారు. స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలని, షవర్ స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదని, ఇంటి తలుపులు, కిటికీలను మూసి ఉంచాలన్నారు.ఎక్కువగా పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే కార్మికులు , నీటి గొట్టాలు బిగించే సిబ్బంది, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని జాగ్రత్తలు పాటించి ప్రాణాపాయం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.



# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం





హైదరాబాద్ జులై 23 (పల్లె వెలుగు దినపత్రిక)బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ గారు ఈరోజు ఓబీసీ మోర్చా రాష్ట్ర టీమ్ తో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి గురుకులాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈరోజు బిజెపి ఓబీసీ మోర్చా తరఫున మేము బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ గారిని కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించాం. రాష్ట్రంలోని బీసీ గురుకులాల శోచనీయ పరిస్థితులపై ఆయన దృష్టికి తీసుకెళ్లాం. ఈ విషయం పట్ల బీసీ కమిషన్ సానుకూలంగా స్పందించింది. కొన్ని సూచనలు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేలా ప్రయత్నిస్తోంది. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలోని గురుకులాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు, పాములు, తేళ్ల వంటి విషపు పురుగుల వల్ల మరణించిన ఘటనలతో పాటు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరికొన్ని చోట్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ విషయాలపై గతంలో కూడా మేము అనేకసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాం. కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఒత్తిడి చేశాం. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలోనే మేము అధికారులను కలిసి మరోసారి విజ్ఞప్తి చేశాం. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి మళ్లీ ఏర్పడకూడదని చెప్పాం. కానీ ఈ 10 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ బీసీ గురుకులాలలో దాదాపు 10 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వారిలో ఏడుగురు ఇప్పటికే మృతి చెందగా, ఇద్దరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఒక విద్యార్థికి రెండు కాళ్లు, నడుము విరిగిపోయిన పరిస్థితి విషమంగా ఉంది.ఈ బీసీ గురుకులాల్లో విద్యార్థులకు ఎదురవుతున్న ప్రధాన ఇబ్బందులు:రాష్ట్రంలోని దాదాపు 70% బీసీ గురుకులాలలో తగిన నీటి సౌకర్యం లేదు. వేలాది మంది విద్యార్థులు ఉన్న చోట్ల కనీస వసతులు లేవు.రాష్ట్రంలోని మరికొన్ని బీసీ హాస్టళ్లలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల నారాయణఖేడ్లో 20 మంది విద్యార్థులు ఫుడ్ ఇన్ఫెక్షన్తో హాస్పిటల్లో చేరారు.ఓ గురుకుల హాస్టల్ లో భోజనం సరిగ్గా లేక ఇబ్బందులు పడి ఆ తర్వాత భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది.కొన్ని ప్రాంతాల్లో పాములు, తేళ్లు వంటి విషపు ప్రాణులు హాస్టల్ పరిసరాల్లో తిరుగుతున్నాయి. ఇటీవల చౌటుప్పల్లో, మహబూబ్నగర్లో జరిగిన ఘటనలు బాధాకరం. విద్యార్థినులు బిల్డింగ్ పై నుంచి దూకి మృతి చెందిన విషయాలు రాష్ట్రంలోని బీసీ విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.ఈ పరిస్థితులన్నింటినీ బీసీ కమిషన్ గమనించి, ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మేము విజ్ఞప్తి చేశాం. ఈ విద్యార్థుల జీవితాలను కాపాడేందుకు బీసీ కమిషన్ ముందుండి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు ప్రతిరోజూ ఎక్కడో ఒక బీసీ గురుకులంలో ఫుడ్ పాయిజన్తో విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రిన్సిపల్, వార్డెన్లు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్డింగ్ను రెంటుకు తీసుకునే ముందు కనీస ప్రమాణాలు పరిశీలించాలి. ఆ బిల్డింగ్ నివాసయోగ్యమా? నీటి సౌకర్యం ఉందా? భద్రతా పరంగా వసతులున్నాయా? ఇవేవీ పరిశీలించకుండా పనికిరాని బిల్డింగుల్లో గురుకులాలు పెడుతున్నారు. 70%–%80% బీసీ గురుకులాలు ఊరు బయట, సదుపాయాలు లేని ప్రదేశాల్లో ఉన్నవి. ఆ బిల్డింగుల్లో నీరు లేదు, బాత్రూమ్లకు తలుపులు లేవు, కాంపౌండ్ వాల్స్ లేవు, భద్రత లేని ప్రాంతాల్లో పాములు, తేళ్లు తిరుగుతున్నాయి. విద్యార్థులు అడవిలో ఉన్నట్టుగా జీవిస్తున్నారు. చాలా గురుకులాల్లో పిల్లలు ఆరోగ్యంగా తినే పరిస్థితి లేదు. కొందరు తమ భవిష్యత్తు కోసం సర్దుకుపోతున్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు, కలెక్టర్లకు, స్థానిక అధికారులకు విద్యార్థులపై కనీసం దయ లేదు. పేదరికం వల్ల తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించిన తల్లిదండ్రులకు విద్యార్థుల మరణాలతో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.బీసీ కమిషన్కు ఈ విషయాన్ని వివరంగా చెప్పాం. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. హాస్టల్ భవనాలు నివాసానికి, చదుకునేందుకు, స్నానాలకు పేర్కొన్నారు అనుకూలంగా ఉండాలి. నీటి సౌకర్యం లేని బిల్డింగులను గుర్తించి, తక్షణమే బోర్లు వేసి నీటి వసతిని కల్పించాలి లేదా భవనాన్ని మార్చాలని వివరించాం.వాస్తవిక స్థితిని బట్టి ఆ మార్పులు చేయాలని కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలి.మంత్రులు, కలెక్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా గురుకులాల్లో ఉండి సమస్యలు తెలుసుకోవాలని, లోపాలుంటే వెంటనే సరిదిద్దాలని గతంలో సీఎం ప్రకటించారు. కానీ ఇప్పటికీ ఏ ఒక్కరూ స్పందించలేదు. గత రెండు నెల్లల్లో అనేకమంది విద్యార్థులు చనిపోయారు. ప్రస్తుత పరిస్థితులు దారితప్పుతోండి రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. మేం గురుకులాలను పరిశీలించేందుకు వెళితే గేట్లకు తాళాలు వేస్తున్నారు, కలెక్టర్ అనుమతి తీసుకోవాలని చెబుతున్నారు. పోలీసులతో అడ్డుకుంటున్నారు. ఇదేం తీరు? ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో పేరెంట్స్ కమిటీని ఏర్పరచాలి. వారు భోజనం, నీటి సౌకర్యం, హాస్టల్ పరిస్థితులపై పర్యవేక్షణ జరిపేలా చూడాలి. భద్రత లేని అధికారులు, నిధులు దుర్వినియోగం చేసే వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులంలో ఒక పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ సభ్యుల్లో తల్లిదండ్రులతో పాటు, ప్రభుత్వపరంగా అక్కడి ప్రిన్సిపల్ తర్వాత ఒక ఉన్నత అధికారి ఉండాలి. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశమై పిల్లల ఆహార పరిస్థితులు, హాస్టల్ సౌకర్యాలు, నివాస సమస్యలు, భద్రతా లోపాలు మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించాలి. ఈ సమీక్ష సమావేశాల్లో గుర్తించిన చిన్న చిన్న లోపాలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలి. అవసరమైతే కలెక్టర్ లేదా సంబంధిత శాఖల ద్వారా తగిన చర్యలు తీసుకునేలా చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కమిటీ నివేదికను పరిగణలోకి తీసుకుని లోపాలను సరిదిద్దాలి, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలి, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై కనీసం శ్రద్ధ వహించాలి. ఇది పిల్లల భవిష్యత్తు, వారి ప్రాణాలను కాపాడే విషయం. పేద కుటుంబాల నుండి వచ్చిన పిల్లలు, తల్లిదండ్రులకు దూరంగా ఆ గురుకులాల్లో చదువుకునేందుకు వచ్చి ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని నష్టపరిహారాలతో కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయకుండా, తగిన చర్యలు తీసుకోవాలి. ఇవే అంశాలను బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. కమిషన్ సభ్యులు, ముఖ్యంగా నిరంజన్ గారు సానుకూలంగా స్పందించారు. పిల్లల విషయంలో ప్రభుత్వానికి తగిన సూచనలు ఇస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విషయంలో తప్పకుండా జాగ్రత్తగా ఉండాలి. ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల కోసం ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు కావాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే, బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తుందని ఆనంద్ గౌడ్ తెలిపారు

# పెద్దకొత్తపల్లి బిజెపి మండల కార్యాశాల



నాగర్ కర్నూల్ జూలై 23 (పల్లె వెలుగు దినపత్రిక)పెద్ద కొత్తపల్లి మండల పార్టీ కార్యాలయంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి శ్రీ ఎల్లేని సుధాకర్ రావు గారి సూచనల మేరకు బిజెపి మండల అధ్యక్షులు దేశమోని పరుశరాం గారి ఆధ్వర్యంలో మండల కార్యశాలను ఏర్పాటు చేయడం జరిగింది....... అనంతరం వారు మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో ఉన్న గ్రామపంచాయతీలలో ఈ స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరాలని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.. పోటీల్లో నిలబడాలని ఆసక్తిగల బిజెపి నాయకులందరూ నిరంతరం ప్రజల్లో ఉండాలని వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని, గ్రామంలోని నాయకులందరూ సమన్వయంతో కష్టపడి పనిచేసే మండలంలో అత్యధికంగా ఎంపీటీసీ, సర్పంచ్ వార్డులను గెలుచుకునే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తీర్మానించడం జరిగింది...

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం





నాగర్ కర్నూల్ జూలై 23 పల్లె వెలుగు దినపత్రిక తాడూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చీల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జడ్పీటీసి ఎంపిటిసి ఎన్నికల సన్నాహాకి సమావేశానికి ముఖ్య అతిథిగా %జిల % పొంజ% ఎన్నికల తాదూరు మండల కన్వీనర్ నాగేందర్ గౌడ్ గారు హాజరై వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.. ప్రతి కార్యకర్త కూడా బూతు స్థాయిలో పార్టీ కోసం పని చేస్తూ అలాగే పార్టీ యొక్క విధివిధానాలను పాటించాలి అని వారు సూచించడం జరిగింది.. ఎంపీటీసీ జడ్పీటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు పార్టీ చాలా సీరియస్ గా తీసుకుంది.. కాబట్టి మండలంలో ఉన్న సీనియర్ నాయకులు గ్రామ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖ్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, అందరు కూడా మీకు ఇచ్చిన( కేటాయించిన ) గ్రామాలలో మరియు శక్తి కేంద్ర కేంద్రాలలో పనిచేయాలి అని వారు సూచించడం జరిగింది..రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్తలు పనిచేయాలని వారు దిశా నిర్దేశం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చ కార్యదర్శి ధన్సోజు నరేష్ చారి, మాజీ మండల అధ్యక్షులు లోహిత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు శ్యాంసుందర్, నాగయ్య గౌడ్, మల్లేష్, సాయి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు...

# మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరం :ఎమ్మెల్యే జిఎస్ఆర్






భూపాలపల్లి జూలై 23 పల్లె వెలుగు ప్రతినిధి: మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం సాయంత్రం భూపాలపల్లి బస్డిపో లో డిపో మేనేజర్ ఇందూ అధ్యక్షతన నిర్వహించిన మహాలక్ష్మీ పథకం సంబరాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటి వరకు మహిళలకు 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలిపారు. ప్రజా వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ విలువ రూ.6700 కోట్లుగా నమోదైందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోందన్నారు. ఒక్క మన భూపాలపల్లి డిపోలోనే 1,44,72,000 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని,ఆర్టీసీకి మహాలక్ష్మీ ఆదాయం రూ.73,83,43,000 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ సత్పలితాల చొరవ వల్ల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ చార్జీల డబ్బులు కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని,దీని వల్ల ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల అవసరమైన ప్రదేశాలకు ఒక్కరూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నారన్నారు.ఇది రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా తీసుకున్న కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి బస్సుతో మీ ప్రయాణం ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం భూపాలపల్లి నుండి దూదేకులపల్లి గ్రామానికి ఎమ్మెల్యే విమలాపూర్, రాంపూర్, గొల్లబుద్దారం మీదుగా బస్సు సర్వీసును ఆర్టీసీ డీఎంతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్సులో బాంబులగడ్డ వరకు ఆర్టీసీ డీఎం ఇందూ, జిల్లా ఆర్టీఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ బిజెపి మండల కార్యాశాల



కొల్లాపూర్ జులై 23 పల్లె వెలుగు దినపత్రిక స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నిక ఏదైనా కొల్లాపూర్ గడ్డమీద ఎగిరేది భారతీయ జనతా పార్టీ జెండా పేద ప్రజలకు అండ అని నారాయణ గారు మాట్లాడడం జరిగింది నిర్వహణలో భాగంగా కొల్లాపూర్ ఇంచార్జ్ సుధాకర్ రావు గారి సూచన మేరకు భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ రూరల్ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రతి ఎంపీటీసీ స్థానంలో మరియు జడ్పిటిసి లో పార్టీ పోటీ చేయాలని మండల సమావేశం తీర్మానించడం జరిగింది. రాబోయే రోజులలో ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త పోరాడుతూ తమ శక్తివంచన మేరకు ప్రతి ఎంపీటీసీని గెలుచుకునే విధంగా ప్రయత్నం చేయాలని కార్యక్రమంలో నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శేఖర్ గౌడ్ మండల ఇన్చార్జ్ పవర్ భీమేష్ జిల్లా సమస్యల ప్రధాన కార్యదర్శి . అనుకలి. రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్. జగపతిరావు మరియు ఉపాధ్యక్షులు సాయి ప్రకాష్, సాలకర్. పాండు. కార్యదర్శులు. శివ యాదవ్ మరియు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కల్పనా రెడ్డి మరియు శ్రీరామ్ యాదవ్. భరత్. రమేష్. స్వామి. చందు పాల్గొన్నారు

## జిల్లావ్యాప్తంగా విత్తనాలు ఎరువుల దుకాణంలో పోలీసుల తనిఖీలు



భూపాలపల్లి జూలై 23 పల్లె వెలుగు ప్రతినిధి: బుధవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్ లతో సంయుక్తంగా ఏర్పడి జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న విత్తన ఎరువుల దుకాణంలో, ఎరువుల స్టాక్ పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఎరువుల సంచులపై ఉన్న లేబుల్ తో పాటు లేబుల్లో ఉన్న వివరాలు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములలో నిలువ ఉంచిన విత్తన సంచుల ఎరువుల వివరాలను సేకరించారు. లైసెన్స్ వివరాలను అలాగే ఎరువుల సంచులను సరఫరా చేసిన కంపెనీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫెర్టిలైజర్స్ షాప్ లపై ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

## కార్యకర్తలకు గుడ్ న్యూస్: కీలక ప్రకటన చేసిన మంత్రి నారాయణ




తన నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త తెలిపారు. పార్టీ కార్యకర్తల కోసం ఆయన ఒక కీలక ప్రకటన చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తల రుణం తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలను ఆదుకునేందుకు సొంత నిధి ద్వారా ఏటా రూ.10 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.నెల్లూరులో నిన్న నిర్వహించిన కార్యక్రమంలో 175 మంది కార్యకర్తలకు రూ.45 లక్షల రూపాయల చెక్కులను తన సతీమణి రమాదేవితో కలిసి మంత్రి నారాయణ పంపిణీ చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఏటా రూ.10 కోట్లు చొప్పున, ఐదేళ్లకు రూ.50 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.తన విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టానని ఆయన తెలిపారు. వారికి ఏ కష్టం వచ్చినా 24 గంటలూ అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యకర్తలు, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు నగర సమగ్రాభివృద్ధికి పక్కా యాక్షన్ ప్లాన్తో ముందుకు వెళ్తున్నామని ఆయన చెప్పారు. రోడ్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇకపై స్వీపింగ్ యంత్రాలతో రోడ్లను శుభ్రం చేస్తామని తెలిపారు. నగర పాలక సంస్థకు 28 యంత్రాలను అందించడం జరిగిందన్నారు. నెల్లూరులో 5 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించాలన్నదే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## మానవ అక్రమ రవాణా , సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించండి

### ఆపరేషన్ ముస్కాన్ సిఐ శంకర్




కల్వకుర్తి జులై 23 పల్లె వెలుగు దినపత్రిక మానవ అక్రమ రవాణా , సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని ఆపరేషన్ ముస్కాన్ సిఐ శంకర్ అన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలో ఆపరేషన్ ముస్కాన్ మరియు కల్వకుర్తి నియోజకవర్గ సి టీం సభ్యులు అందరుకలిసి కల్వకుర్తి పట్టణంలో ఉన్న సూర్య లత, సూర్య జ్యోతి కాటన్ మిల్స్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కంపెనీ పనిచేసే వర్కర్స్ మరియు కంపెనీ యాజమాన్యంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఈ యొక్క కార్యక్రమంలో కొన్ని విషయాలను గురించి వాళ్లకు తెలియపరచడం జరిగింది ఈ కంపెనీలలో మహిళల వేధింపులు గుర్తు తెలియని వ్యక్తులు మొబైల్ ద్వారా వేధింపులు. సైబర్ నేరాల గురించి మరియు మహిళలకు సంబంధించి నేరాల గురించి. సోషల్ మీడియాతో మరియు సోషల్ మీడియా వాడే సమయంలో గుర్తు తెలియని లింక్స్ వస్తే వాటిని తొందరపడి ఓపెన్ చేయరాదని మరియు అటువంటి లింక్స్ తో జాగ్రత్తగా ఉండాలని మరియు ఏదైనా అత్యవసరం అత్యవసర సమయంలో డైల్ 100 ఫోను చేసి సమాచారం ఇవ్వగలరని మరియు మా యొక్క ఫోన్ నెంబర్లు ఇచ్చి ఏదైనా సమాచారం ఉన్నట్లయితే వాట్సాప్ ద్వారా తెలుపగలరని ఈ యొక్క అవగాహన సదస్సులో తెలియపరచడం అయినది. నాగర్ కర్నూల్ జిల్లా ఆపరేషన్ ముస్కాన్ టీమ్ లీడర్ సిఐ శంకర్., కృష్ణయ్య ఎస్సై, కల్వకుర్తి సి టీం. జానకి రాములు ఏ ఎస్సై శ్రీనివాస్ శర్మ హెడ్ కానిస్టేబుల్, శేఖర్ గౌడ్ హెడ్ కానిస్టేబుల్ రమణ , శ్రీనివాస్ యాదవ్ కోనేరు ఎన్జీవో, సహ్రదగరి లేబర్ ఆఫీసర్ జూనియర్ అసిస్టెంట్, మల్లీశ్వర్ చైల్డ్ హెల్ప్ లైన్, విజయ క్రాంతి కానిస్టేబుల్. సూర్యలత కాటన్ మేనేజర్ రామాంజనేయులు రెడ్డి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఓ అన్నా ఇది విన్నావా....

## కాస్ట్లీ బాటిల్ కొని మద్యం తాగుదాం అనుకునే మందు బాబులకు ఇది షాకింగ్ న్యూస్....

**నంద్యాల రూరల్, జులై( పల్లె వెలుగు** కాస్ట్లీ బాటిల్స్‌లో కల్తీ మందు..! వేలకు వేలు పోసి చీప్ లిక్కర్ తాగుతున్న మందుబాబులు తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని ఒక రైస్‌మిల్లులో రహస్యంగా కల్తీ సరుకు...కోట్లరూపాయల నకిలీ మద్యం.....ఇక కిడ్ని,లివర్, పాంక్రియ దెబ్బతినకుండా ఎలా ఉంటాయ్.. భాయ్.....పోలీసుల విచారణ లో తేలిన నమ్మలేని నిజాలు

**మందు ప్రియులారా.. ఇది మీ కోసమే..!**

ఈ మధ్య కిక్కులో తేడా కనిపిస్తోందా? ఖరీదైనా బ్రాండ్ కొన్నా.. అదే చీప్ లిక్కర్ కంపుకొడుతుందా? వేసిన సీల్ వేసినట్లే ఉన్నా అసలు సరుకు మాయమైనట్లు అనిపిస్తుందా? అయితే, మీ అనుమానం నిజమే. మీ కిక్కుకు చెక్ పెట్టారు కేటుగాళ్లు. కిక్కు తగ్గడమే కాదు.. మీ ప్రాణాలను కబళిస్తున్న దందా ఒకటి వెలుగులోకి వచ్చింది.

**178 బ్రాండ్స్ కల్తీ..** ఏంటో ఈ మధ్య ఎంత తాగినా కిక్ ఎక్కడం లేదు. మొదట బాగానే ఉండేది. కాస్త పడగానే కిక్ ఇచ్చేది. రాను రాను సరుకు నీళ్లలా ఉంటుంది. అసలు నీళ్లు కలపకుండా 'రా' తాగకూడదు. కానీ.. రా తాగినా కిక్ ఎక్కడం లేదు. నకిలీ మద్యమా అని అనుకుందామంటే.. సీసా ఒరిజినల్‌ది. పైగా సీలు కూడా ఉంది. మరి ఏమై ఉంటుందా? అని ఇటీవల మందుబాబుల మధ్య పెద్ద చర్చే నడిచింది. నిన్నటి వరకు సమాధానం దొరకలేదు. కానీ ఇప్పుడు బండారమంతా బయటపడింది. సూర్యపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురంలో నకిలీ మద్యం తయారీ గోదాంపై తెలంగాణ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సూపరిండెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఎక్సైజ్ పోలీసులు దాడులు చేయడంతో మందుబాబులకు విషయం అర్థమైంది. ఒరిజినల్ ఖాళీ బాటిల్స్‌ను సేకరించి, అందులో సగం నీళ్లు, కొంత స్పిరిట్, కొంత మద్యం కలిపి.. సీల్ వేసి కిక్‌కు చెక్ పెట్టిన మద్యం మాఫియా అరాచకం తెలిసింది. ఈ కల్తీ ఒకటి రెండు బ్రాండ్లకు మాత్రమే పరిమితం కాలేదు. ఏకంగా 178 బ్రాండ్లనే కల్తీ చేశారు.

**15 లక్షల విలువైన కల్తీ మద్యం..** పోలీసులు దాడులు చేసి సుమారు 15 లక్షల రూపాయల విలువైన కల్తీ విస్కీ స్వాధీనం చేసుకున్నారు. ఇది కేవలం ప్యాక్ చేసి సిద్ధంగా ఉన్న కల్తీ మద్యం మాత్రమే. షాకింగ్ విషయం ఏంటంటే.. నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే ముడి సరుకు, అంటే సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన స్పిరిట్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు నకిలీ మద్యం నింపి మార్కెట్‌లోకి పంపడానికి సిద్ధంగా ఉన్న 11 వేల ఖాళీ బాటిళ్లు, వాటికి అతికించాల్సిన 20 లేబుల్ బండిల్స్ కూడా పట్టుబడ్డాయి. ఖరీదైన బ్రాండ్ల సీసాలను సేకరించి వాటికి సరిపడా మూతలు, లేబుళ్లను అక్రమార్కులు తయారు చేసుకుంటున్నారు. ఆ సీసాలో స్పిరిట్‌తో తయారుచేసిన కల్తీ మద్యం పోసి ఒరిజినల్ తరహా మూతలు బిగిస్తున్నారు. ఇలా బాటిల్ క్యాప్‌ల నుంచి హోలోగ్రామ్ సీల్స్ వరకు అన్నీ ఒరిజినల్‌ను పోలి ఉండేలా కాపీ చేశారు. ఇది మార్కెట్‌లోకి వచ్చాక ఇది నకిలీ బాటిల్ అని గుర్తించడం చాలా కష్టం. ముఠా హైదరాబాద్‌లోని కృష్ణపద్మ అనే స్పిరిట్ కంపెనీ నుంచి టన్నుల కొద్దీ స్పిరిట్ కొనుగోలు చేసి, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని ఒక రైస్‌మిల్లులో రహస్యంగా కల్తీ సరుకు తయారు చేస్తున్నారు. ప్రముఖ బ్రాండ్ల పేరుతో ఈ కల్తీ మద్యాన్ని మార్కెట్‌లోకి పంపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం, రేపల్లె, అమలాపురం వంటి పలు కీలక ప్రాంతాల్లోనూ ఈ ముఠా నకిలీ మద్యాన్ని విక్రయించినట్లు



దర్యాప్తులో వెల్లడైంది. అక్కడ తీగలాగితే ఇక్కడ డొంక కదిలింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో కౌంటర్ విధులు నిర్వహిస్తున్న శంకర్‌తో పాటు మరికొందరు ఈ ముఠాలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ భారీ దందా గుట్టు రట్టైంది. ఖరీదైన మద్యం బాటిళ్లలో కల్తీ మద్యాన్ని నింపి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న ముఠా కుట్ర ఎట్టకేలకు బయటపడింది. ఖరీదైన బ్రాండ్లలో కల్తీ మద్యాన్ని కలపడం ద్వారా ఎవరికీ అనుమానం రాదనుకున్నారేమోగాని వారి పాపం పండి చివరకు అడ్డంగా దొరికిపోయారు. ఇద్దరిని అరెస్ట్ చేసి పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## అహోబిలం నరసింహ స్వామి ఆలయంలో హుండీ చోరీ చేసిన నిందితుల అరెస్టు డీఎస్పీకే ప్రమోద్

### 82 వేల నగదు స్వాధీనం డీఎస్పీకే ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో గత నెల 26 న జరిగిన హుండీ లో నగదు చోరీ కేసులో నలుగురు వ్యక్తులు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో బుధవారం రాత్రి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో పనిచేసే నలుగురు సిబ్బంది శ్రీ స్వామివారి హుండీలో నగదును తీసినట్లు సీసీ ఫుటేజ్ ద్వారా బయటపడడం జరిగిందని తెలిపారు. ఆలయ సీఈఓ సుందర రాజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చోరీకి పాల్పడిన నరసింహ, సుబ్బరాయుడు మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.82,000/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. అహోబిలం దేవస్థానంకు సంబంధించి ఏదైనా నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి ప్రమోద్ హెచ్చరించారు. కేసును త్వరిత గతిన పరిష్కరించిన రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఎస్ఐ వరప్రసాద్ ను పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందించి రివార్డును ప్రకటించారు.

## దెందులూరులో ఆదరణ పనిముట్ల అమ్మకాలపై దర్యాప్తు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**దెందులూరు చీఫ్ బ్యూరో జులై 23 పల్లె వెలుగు** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో వైసీపీ పాలనలో ఆదరణ పనిముట్లు అమ్మకాలపై దర్యాప్తునకు ఆదేశించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. దెందులూరులో ఎంజేపీ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. దెందులూరు నియోజకవర్గం అప్పన్న వీడు కల్యాణమండపంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డబుల్ ఇంజిన్ సర్కార్ తో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. జగన్ అసమర్థ పాలన కారణంగా రాష్ట్రం అన్ని విధాలా వెనుకబడి పోయిందన్నారు. దెందులూరు నియోజకవర్గంలో ఆదరణ పథకంలో పనిముట్లు లబ్ధిదారులకు అందజేయకుండా అమ్ముకోవడం దారుణమన్నారు. జగన్ తో సహా వైసీపీ నాయకులందరూ దోపిడీకి అలవాటు పడ్డారన్నారు. ఆదరణ పనిముట్ల అక్రమాలపై అధికారులు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వినతి మేరకు దెందులూరులో ఎంజేపీ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆప్కాబ్ చైర్మన్ గన్నీ వీరాంజనేయులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన

### రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూలై 23** ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన చింతల రవి ఇటీవలే కరెంట్ షాక్ కు గురై మరణించగా వారి కుటుంబాన్ని మరియు ఇదే గ్రామానికి చెందిన మొర అబ్బాస్ పురుగు మందు తాగి మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలను ఓదార్చిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అదే విధంగా ములుగు పట్టణ కేంద్రానికి చెందిన ఎండి రియాజ్ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు



## భారీ వర్షాల కారణంగా అత్తచెరువు తూము లీకేజ్

### 20 ఇళ్లల్లో చేరిన వరద నీరు



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 23** మంగపేట మండలం మల్లూరు గ్రామంలో నిన్న రాత్రి , ఈ రోజు ఉదయం భారీగా కురిసిన వర్షాల కారణంగా అత్తచెరువు నుండి తూము నీరు వలన గ్రామంలో గల సుమారు 20 ఇళ్లలోకి వరద నీరు చేరిన విషయాన్ని గమనించిన స్థానిక అధికారులు తూము నుండి వచ్చే వరదలు నిలుపుదల చేసి, తూము నుండి వచ్చే వరద కాలువలోకి వెళ్లే విధంగా కాలువలు క్లీనింగ్ చేయించి వర్షం నీరును ఇళ్ళలోకి రాకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తాహసిల్దార్ తోట రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్, మల్లూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి సంబంధిత కుటుంబాలను తరలించి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నీటిపారుదల శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నిస్సహాయులను ఆదుకుంటే దైవానుగ్రహం కలుగుతుంది. అఫ్జల్ ఖాన్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పల్లె వెలుగు** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ తన నివాసంలో ప్రతి బుధవారం నిర్వహించే అన్న దాన కార్యక్రమం లో వినూత్నంగా పారిశుద్ధ్య కార్మికుల కు సబ్బులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ఎంతో తృప్తిగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. సమాజం లో అందరు సేవా కార్యక్రమాల వైపు ఉండాలని, నిస్సహాయులను ఆదుకుంటే దైవానుగ్రహం పొందుతారని ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు ఉపాధ్యాయులు పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లాలో20 గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 కేంద్ర బృంధం సర్వే

### బుధవారం నుండి ప్రారంభం అవుతుందనీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తెలిపారు.



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 23 :** స్వచ్ఛా సర్వేక్షణ్ ప్రత్యేక ఆప్ ద్వారా సర్వే నిర్వహించి ఉత్తమ గ్రామ పంచాయితీలకు గాను పురస్కారాలు అందించనున్నారని, ములుగు జిల్లా వ్యాప్తంగా 10 మండలాలు, 171 గ్రామపంచాయితీలు ఉన్నాయని అన్నారు. ఎంపిక చేసిన 20 గ్రామాలలో, కేంద్రం ఎంపిక చేసిన 16 ఇళ్ళ లో సర్వే నిర్వహించనున్నారు. అందులో ప్రత్యేకంగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, తడి, పొడి చెత్త నిర్వహణ, గ్రామపంచాయితీలలో సానిటేషన్, పరిశుభ్రత తదితర అంశాలను సర్వే చేయనున్నారని అన్నారు. అలాగే గ్రామ పంచాయితీ భవనం, పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తదితర గ్రామపంచాయితీ అసెట్స్ ని తనిఖీ నిర్వహించనున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వ ఏ ఎం ఎస్ బృందం మర్యాద పూర్వకంగా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు/ డి ఆర్ డి ఓ ని కలిసి సర్వే విధానాన్ని వివరించారు.అడిషనల్ కలెక్టర్ ఎం . సంపత్ రావు జిల్లా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం మధు, రాకేష్, రాజు వెంకటనారాయణ, ఎస్ బి ఎం కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో వన మహోత్సవం

### బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూలై 23 కుప్పం :** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణంలో బుధవారం ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని బీసియన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి సమీర్ భాష, బీట్ ఆఫీసర్ సుధాకర్, మధుదేశావంత్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీసీ నాగరాజ్ మాట్లాడుతూ... నేటి పారిశ్రామికీకరణ యుగంలో పర్యావరణ గురించి ఆలోచించడం చాలా ముఖ్యమైందన్నారు. కొన్ని దశాబ్దాలుగా చెట్లను విచక్షణ రహితంగా నరికి వేయడం వలన పర్యావరణం దిగజారిపోయిందన్నారు. చెట్ల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కలిగినప్పుడే పర్యావరణాన్ని పచ్చగా మార్పు చెందుటకు సాధ్యమన్నారు. వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ... ప్రకృతిని ప్రేమిస్తూ పరిరక్షిస్తూ ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, ఎన్ ఎస్ ఎస్ విభాగం కోఆర్డినేటర్లు మాధవన్, గంగాధర్, డాక్టర్ శరవణ, విభాగాధిపతులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ( పి ఆర్వో ) ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాళ్ళవాగు ను పరిశీలించిన.... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 23 : జిల్లా స్థాయి. మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల యాకన్న గూడెం రాళ్ళ వాగు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు మరమ్మతులకు గురైన వంతెనను కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్లవాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిందని, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు,గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం ఉందని వరద నీరు చేరి రోడ్లు పై వచ్చినప్పుడు ప్రజలు, వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయట కు రావద్దని, గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరవస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరీన ఇళ్లల్లో ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించాలనీ అవసరమైన బోటు రెస్క్యూ టీమ్ సిద్ధం గా ఏటూరు నాగారం అందు బాటులో ఉన్నదని, గర్భిణి స్త్రీలు స్థానిక ఆసుపత్రి తరలించాలనీ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ , దోమల మందు పిచికారి చేయాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతిని పరిశీలన.





**ములుగు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు.**

**గ్రామ కార్యదర్శులు తమ తమ గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించాలి వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ఏర్పాట్లు చేయాలి.**

**భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.**

**రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 23 : గురువారం ములుగు జిల్లా లోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరుద ఉధృతిని పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ములుగు జిల్లాలో భారీ వర్షాలు నిన్నటి నుండి కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు. రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని, జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# మెరుగైన వైద్య సేవలు అందించాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 23 ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం వెంకటాపురం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేసి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ని అన్ని రికార్డులను, రిజిస్టర్ లను, గదులను, ఇన్వార్డ్ రోగి వార్డులను పరిశీలించి, డాక్టర్ల సేవలు ఏ విధంగా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు, వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు బాగున్నాయని రోగులు తెలియజేయగా, కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ రూమును పరిశీలించి , మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ పరీక్షలు జ్వరంతో వచ్చే ప్రతి రోగికి పరీక్షించాలని ల్యాబ్ టెక్నీషియన్ కు సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఇతర సమస్యలు ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివాజీ హెడ్నర్స్ సరస్వతి ల్యాబ్ టెక్నీషియన్ గురుదేవ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# గోవిందరావుపేట మండల ప్రజలకు పస్ర పోలీసులు ముఖ్య సూచన

**భారీ వర్షాల కారణంగా పస్రా పోలీస్ లు ప్రత్యేక బృందాల ఏర్పాటు**

**ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలిగిన సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నెంబర్లు 8712670085 పస్రా. ఎస్సై 8712670086 పస్రా పోలీస్ స్టేషన్**



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 23 గోవిందరావుపేట మండలంలోని ప్రజలకు మరియు రైతులకు మా పోలీసు వారి నుండి చేయు ముఖ్య సూచన. రానున్న రెండు మూడు రోజుల్లో మన ప్రాంతానికి విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున అవసరముంటే మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలని కరెంటు స్తంభాలు పక్కన ఉన్న తీగలును మరియు ఐరన్ తీగలు పొరపాటున ముట్టుకోవద్దు మరియు తీవ్ర వర్షాలు కారణంగా ఎవరు అయినా పాత ఇంట్లో నివసిస్తుంటే ఈ వర్షానికి నాని కూలెందుకు అవకాశం ఉన్నందున అట్టి ఇళ్లను ఖాళీ చేయగలరు తీవ్రమైన వర్షం వలన వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అట్టి ప్రాంతాల్ని ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకి వచ్చి ఉండాలని అనవసరంగా వాగులుని దాటవద్దు ఎక్కడైనా రోడ్ల మీదకి నాళాలు పొంగి ప్రవహిస్తుంటే దాని పైనుండి ఎవరు దాటవద్దు అలాగే అలా ప్రవహిస్తున్న నాళాల గురించి, అత్యవసరం ఐతే పస్రా పోలీస్ వారి ప్రత్యేక బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంటారు కవున, ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు జరిగిన పస్రా పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి**



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జులై 23 : ములుగు జిల్లాలో భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు విజ్ఞప్తి చేశారు. బంగాళాఖాతంలో అల్పపీడన ధోరణి వల్ల జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో తప్ప ఇంటి నుంచి బయటకు వెళ్ళకూడదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. వాతావరణ శాఖ సూచన మేరకు మృత్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని ఆమె తెలిపారు. భారీ శబ్దాలతో ఉరుములు కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .ఈ పిడుగుపాటుకు పశువులు, ప్రజలు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నారని ఆమె అన్నారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లక పోవడమే ఉత్తమమని తెలిపారు. లోతట్టు మండలాలైన కన్నాయిగూడెం, ఏటురునాగారం మంగపేట, తాడ్వాయి, ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ తల్లి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన

**- మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క**



తెలుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 23: తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ తల్లీ అర్రెం ఎల్లమ్మ అనారోగ్యం తో మరణించగా ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిండు గర్భిణీని చేతులతో ఎత్తి వాగు దాటించిన ఆదివాసీలు

## రోడ్డు వేయాలని అధికారులకు వినతి

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జులై 23 : తాడ్వాయి మండలంలోని కొన్ని గ్రామాలు ఊరు దాటాలంటే ఏరు దాటక తప్పని స్థితి ఆ గ్రామస్తులది. ఆస్పత్రికి వెళ్లాలన్నా.. సుమారు 30 కిలోమీటర్లు దూరంలో మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. ఈ క్రమంలో మధ్యలో ఒక వాగు దాటాలి. ఇక వర్షాకాలం వచ్చిందంటే.. వాళ్ల కష్టాలు వర్ణణాతీతం. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధిలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన నిండు గర్భిణి ఆదివాసి మహిళ గుమ్మడి కృష్ణవేణికి ఉదయం తెల్లవారుజామున 4 గంటల సమయం నుండి పురిటి నొప్పులు మొదలయ్యాయి. వర్షం బాగా కురుస్తుండడంతో కొద్దిగా ఎలువగానే, ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో అల్లిగూడెం నుండి పోచాపూర్ మధ్యలో ఒక వట్టి వాగు ఉంది. వర్షాకాలం కాబట్టి నిన్నటి నుండి వర్షాలు భారీగా కురుస్తుండడంతో ఆ "వట్టివాగు" ఏరులై పారుతుంది. ఆ గర్భిణిని ఆదివాసి గిరిజనులు భుజాలపై ఎక్కించుకొని వాగును దాటించారు. మూడు, నాలుగు గంటల పాటు తీవ్ర వేదన అనుభవించింది ఆ గిరిజన మహిళ. గతంలో బంధాల గ్రామపంచాయతీలో రోడ్లు లేక ఆదివాసీల తీరు వర్ణణాతీతం. కానీ ఇప్పుడు కొంతమేరకు తారు రోడ్డు వేశారు. ఇంకా వాగు అవతల అల్లిగూడెం, నర్సాపురం (పిఎల్) అనే రెండు ఆదివాసి గ్రామాలు రోడ్డు సౌకర్యం లేక మగ్గిపోతున్నాయి. ఏటా వర్షాకాలంలో తమకు ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, మంత్రి సీతక్క స్పందించి ఈ వాగులపై వంతెనలు నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించాలని అల్లిగూడెం, నర్సాపూర్ (పి ఎల్) ఆదివాసి గిరిజనులు కోరుకుంటున్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com